నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

గురువారం | సెప్టెంబర్ 05, 2024 | www.navatelangana.com

శాంతియుత వాతావరణంలో .. పండుగలను జరుపుకోవాలి : ఎస్ఐ



మిడ్జిల్ : కుల,మతాలకు అతీతంగా పండుగలను శాంతియుత వాతావరణం జరుపుకోవాలని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు .. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక చవితి పండుగ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన వినాయక కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మమ్మద్ గౌస్, వాడియాల విజయ్ కుమార్, కంచనపల్లి నరసింహ, సాయిలు ,నరేందర్ , రాజేశ్వర్, తిరుపతి, బీరయ్య, వివిధ గ్రామాలకు చెందిన అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నేడు ఉద్యోగ మేళా..

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలోని వివిధ 10 ప్రైవేటు కంపెనీలలో ఖాళీగా ఉన్న వెయ్యి ఉద్యోగాల కోసం గురువారం జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన కార్యాలయంలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు కార్యాలయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ ,బీఎస్సీ నర్సింగ్, ఏఎన్ఎం, బీఫార్మసీ చదివిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన వారు తమ బయోడేటా ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 10 గంటలకు పిల్లల మరి రోడ్డు మార్గంలో ఉన్న కార్యాలయంలో జరుగు మేళాకు హాజరు కావాలన్నారు. రూ. 10000 నుంచి 30 వేల జీతం ఉంటుందని పేర్కొన్నారు.

రైతులకు పండ్ల మొక్కల పంపిణీ

హన్వాడ : మండలంలోని బుద్ధారం గ్రామంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా రైతులకు 10 రకాల పండ్ల మొక్కలు పంపిణీ చేయనున్నారని ఐసిఐసిఐ ఫౌండేషన్ అధికారి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ మొక్కల పంపిణీ కార్యక్రమానికి ఉద్యానవన శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు మండల ఎంపీడీవో ఏఈవో పంచాయతీ కార్యదర్శి హాజరై మొక్కల పంపిణీ చేయనున్నారని అన్నారు దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

ప్రజలను అప్రమత్తం చేయండి : కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వర్షాలు తగ్గినప్పటికీ రానున్న మరికొన్ని రోజులు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పాతబడిన ఇండ్లు పడిపోయేందుకు ఆస్కారం ఉందని, అందువల్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి చెప్పారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుంచి భారీ వర్షాలు, నష్టం, పారిశుధ్యం తదితరాంశాల పై జిల్లా, మండల స్థాయి అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల సమయంలో జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు , సిబ్బంది బాగా పనిచేసి ప్రాణ, ఆస్తి నష్టం పెరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం పట్ల ఆమె అభినందించారు. ప్రస్తుతం వర్షాల భయం లేనప్పటికీ రానున్న మరో నాలుగు, ఐదు రోజుల వరకు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, అందువల్ల గ్రామ స్థాయి మొదలుకొని జిల్లా కేంద్రం వరకు అధికారులు, సిబ్బంది అందుబాటులోఉండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాత ఇండ్లు పడిపోయేందుకు అవకాశం ఉందని, వర్షం తగ్గినందున సీజనల్ వ్యాధులైన జ్వరాలు, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో మురికి కాలువలు శుభ్రం చేయడం, ఫాగింగ్ ,బ్లీచింగ్ పౌడర్ చల్లడం, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం, పిచ్చి మొక్కలు తొలగించడం, తాగునీటి ట్యాంకుల శుభ్రం క్లోరినేషన్ వంటి కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించి విస్తృతంగా నిర్వహించాలని, ఇకపై గ్రామ పంచాయతీలు సందర్శించినప్పుడు తప్పనిసరిగా గ్రామపంచాయతీలో ఉన్న శానిటేషన్ సామాగ్రిని చూస్తామని, ప్రత్యేకించి బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్, స్ప్రేయింగ్ యం త్రాలు, ఆయిల్ బాల్స్ తదితర వివరాలను తనిఖీ చేస్తామని చెప్పారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో ఎక్కడపడితే అక్కడ చేత వేయవద్దని, ఎప్పటికప్పుడు శుభ్రంచేయాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని కోరారు. మందులు, అవసరమైన ఇతర వైద్య సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని చెప్పారు. భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాలపై ఆమె సమీక్షిస్తూ, పాక్షికంగా, పూర్తిగా ఇండ్లు కూలిపోయిన వారికి నష్టపరిహారాన్ని వెంటనే ఇవ్వాలని, ఇందుకు బిల్లులను తక్షణమే సమర్పించాలని, పూర్తి గా పరిశీలించిన తర్వాతే జాగ్రత్తగా బిల్లులు సమర్పించాలని, ఎక్కడైనా బోగస్ ఉంటే కఠిన చర్య తీసుకుంటామని తహసీల్దార్‌లను హెచ్చరించారు. మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లీకేజీలున్న, ఇబ్బందులు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని, మండల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ,ఎక్కడైనా ఇరిగేషన్ ట్యాంకులు తెగిపోయి ఉన్నా, రోడ్లు పున రుద్ధరణ, మరమ్మతు ఉంటే చేపట్టాలని ,మేకలు, గొర్రెలు, పశువులు చనిపోయినట్లయితే తమ దృష్టికి తేవాలని చెప్పారు. గురువారం నుంచి పూర్తి జాగ్రత్తగా పంట నష్టపరిహారం లెక్కించాలని, నిబంధనల ప్రకారమే నష్ట పోయిన పంటలను లెక్కించాలని, పంట నష్టం జరిగిన ప్రతి ఒక్కరూ నష్టపరిహారం జాబితాలో రావాలన్నారు. జిల్లా వ్యవసాయ ,వైద్య ఆరోగ్యశాఖ, మిషన్ భగీరథ ,జెడ్పీ సీఈఓ, డీపీఓ, తదితరులు వారి వారి శాఖలకు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

- కలెక్టర్ విజయేందిరబోయి



నవ తెలంగాణ - మిడ్జిల్

ప్రభుత్వ ఆసుపత్రిలోకి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించాలని , ప్రజలకు వైద్య సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉండాలని, సీజన్లో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ విజయేందర బోయ ఆదేశించారు. బుధవారం ఆమె మిడ్జిల్ పీ హెచ్ సీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పీహెచ్‌సీలో మందులు, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. అంతేకాక చికిత్స కోసం పీ హెచ్ సీ కి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఏ సమస్యతో వచ్చారని పరీక్షలు నిర్వహించారా, మందులు ఇచ్చారా, అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీ హెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ శివకాంత్‌తో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షానికిపి హెచ్ సి లోకి నీరు రాగా ఆ నీటిని వెంటనే తీయించాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. పీహెచ్ సి రెనోవేషన్ పనులు మార్చిలో నిలిచిపోయాయని,ఆ పనులను పూర్తి చేయించాలని కోరగా పరిశీలించి తగు చర్య తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. .ఆసు పత్రికి వచ్చే కేసులపై కలెక్టర్ ఆరా తీశారు . బుధవారం ఎన్ని ఫీవర్ కేసులు వచ్చాయని అడగగా 15 వరకు వచ్చాయని డాక్టర్ చెప్పారు. డెంగ్యూ జ్వరాల వివరాలు అడిగినప్పుడు ఆగస్టు నెలలో ఎలాంటి కేసులు నమోదు కాలేదని, సెప్టెంబర్ లో ఒక కేసు వచ్చినట్లు వైద్యాధికారి కలెక్టర్‌కు వివరించారు . కలెక్టర్ పీహెచ్ సీకివచ్చే సమయానికి 115 మంది ఔట్ పేషెంట్లు రాగా, సరాసరిన ప్రతి రోజు 110 మంది వస్తున్నారని తెలిపారు. కలెక్టర్ మిడ్జిల్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల వెనుక ఉన్న మురికి కాలువ నుండి నీరు పోవడం లేదని, ఇబ్బంది ఉందని, మిషన్ భగీరథ పైపులైను లీకేజీ అవుతున్నదని, వర్షం వచ్చినప్పుడు పాఠశాల మైదానంలోకి నీరు వస్తున్నదని , మొరం వేయించాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే డ్రైను పనిని పూర్తి చేయా ల్సిందిగా అసిస్టెంట్ ఇంజినీర్ ను ఆదే శించారు . మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ ని తక్షణమే అరిక ట్టాలని అన్నారు. వర్షపు నీరు పాఠశాల ఆవరణలోకి రాకుండా తగు చర్య లు తీసుకుంటామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చే యాలని ఆదేశించారు. కలెక్టర్ పాఠశాల ఆవరణను, డార్మెటరీని పరిశీలించివాటిని శుభ్రంగాఉంచుకోవాలని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, ఫ్లోరింగ్ నుపరి శీలించారు. సంపు నిర్మాణంలో ఉండగా త్వరితగతిన పనులు పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.తాగు నీటి ఆర్ఓ ప్లాంటు సైతం పూర్తి చేసి ఉప యోగం లోకి తీసుకురావాలని చెప్పారు. కలెక్టర్ పాఠశాల విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. కలెక్టర్ వెంట మిడ్జిల్ తహసీల్దార్ రాజు నాయక్ , ఎంపీడీవో గీతాంజలి, ఎంపీఓ జగదీష్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకాంత్, కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత తదితరులు ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

మిడ్జిల్ : మండలంలోని సిలోని పల్లి గ్రామంలో బసవని యశోదమ్మ ఆకస్మికంగా మృతి చెందింది ఆమె అంత్యక్రియలకు భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డాక్టర్ వెంకటయ్య, నాయకులు కొండ లింగం , మాజీ సర్పంచ్ జుక్యు నాయక్ , పల్లెముని మల్లేష్ , లక్ష్మయ్య . బూత్ అధ్యక్షులు గంట శ్రీనివాసులు, పాపయ్య , తిరుపతయ్య నాగరాజు పాల్గొన్నారు.

ఎయిడెడ్ బడికి ఉరి..!

- ఖాళీలు బర్తీ చేయకుండా బడుల మూసివేత
- ఎయిడెడ్ పాఠశాలలపై ప్రభుత్వం కత్తి
- ఎయిడెడ్ పాఠశాలలను పట్టించుకోని పాలకులు
- రాష్ట్ర వ్యాప్తంగా 200 పాఠశాలలు, 3వేల టీచర్లు నుంచి వెయ్యి మంది లేరు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఊరి బడికి ఉరితాడు వేస్తున్నారు. ఒక విద్యార్థి పాఠశాల అయినా మూసివేసే ప్రసక్తే లేదన్న పాలకులు మాటలు నీటిమూటలుగా మిగులుతున్నాయి. ఒకవైపు ఉపా ధ్యాయులు రిటైర్‌మెంటు అయితుంటే మరో వైపు విద్యార్థుల సంఖ్య బారీగా పడిపోతుంది. ఖాళీలను బర్తీ చేయకపోవడంతో పాటు పాఠశాలలకు 20 ఏళ్లుగా గ్రాంటు లేక పాఠశాలల నిర్వహణ బారంగా మారింది. ప్రభుత్వమే కాదు నిర్వహణ బారంతో విద్యా కమిటీలు సైతం చేతులు ఎత్తేశాయి. దీంతో ఎయిడెడ్ పాఠశాలల వ్యవస్థ తెలంగాణలో కూనరిల్లుతోంది. కేరళ తరహాలో ఎయిడెడ్ పాఠశాలలను బలో పేతం చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. రాష్ట్రంలో ఏయిడెడ్ పాఠశాలలను కాలగర్భంలో కలిపేందుకు ప్రభుత్వాలు సిద్ధం అవుతున్నాయి. దేశ స్వాతంత్ర్యం కంటే ముందు నుండే దేశంలో అక్షరాస్యతను పెంపొందింప చేయడానికి ఎయిడెడ్ పాఠశాల కృషి మరవ లేనిది. విద్యాకమిటీల పేరుతో వీరి కృషి వల్లనే దేశంలో అక్ష రాస్యత పెరిగింది. రాష్ట్రంలో 200 ఎయిడెడ్ పాఠశాలలు ఉండేవి. 25 వేల విద్యార్థులు చదివేవారు. 3 వేల మంది ఉపా ధ్యాయులు విద్యను బోధించేవారు. ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాలో 16 పాఠశాలలు 3 వేల మంది విద్యా ర్థులు చదివేవారు. 40 మంది ఉపాధ్యాయులు పనిచేసేవారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ ఉన్నత పాఠశాల, పాలెంలో టీఎస్ ఎంఎస్, మహబూబ్ నగర్‌లో మాడర్న్ విద్యాలయం బాగా నడిచేవి. ఇప్పుడవి ఖళీలను బర్తీ చేయకపోవడం, కాంటెన్‌జెన్సీ నిధులు రాకపోవడంతో బడుల నిర్వహణ కష్టతరంగా మారింది. తెలకపల్లి మండల కేంద్రంలో ఉన్న చైతన్య విద్యాలయం గతంలో బాగా నడిచేది. చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చి చదువుకునేవారు. ఇక్కడ ఉన్న వారు ఒక్కొకరు రిటైర్ మెంటు అయ్యారు. హెడ్‌మాస్టర్ కూడా పదవి విరమణ చేయడంతో ఉన్న ఏకైక ఉపాధ్యాయుడుని చిన్న ముద్దనూరు పాఠశాలలకు బదిలీ చేయడంతో అక్కడ ఏయిడెడ్ పాఠశాల మూత పడింది. గతంలో నాగర్ కర్నూల్ జాతీయ ఉన్నత పాఠ శాలలో 200ల మంది పిల్ల లు 10 మంది ఉపా ధ్యాయులు ఉండేవారు. ఇప్పుడు 70 మంది విద్యార్థులు ఐదు మంది ఉపాధ్యాయులు పనిచే స్తు న్నారు. నాగర్ కర్నూల్‌లో మరో ఏయిడెడ్ పాఠశాల ఐ ఎంటి. ఇది ఒక ప్పుడు బాగా నడిచింది. ప్రస్తుతం విద్యా ర్థులు రావడం లేదు. ప్రధానంగా ఉపాధ్యాయులు సైతం రిటైర్ మెంటు కావడంతో ఈ పాఠశాల మూత పడేదశకు చేరుకుంది. 20 ఏళ్ల క్రితం 16 పాఠశాలల్లో 3 వందల మంది ఉపాధ్యా యులు, 4వేల మంది విద్యార్థులు చదువు అభ్యసించేవారు. ఇక్కడ ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయన్న సంగతి మరిచి పాలకులు వ్యవహరిస్తున్నారు. నిర్వహణ బాధ్యతలు కూడా మరిచిపోయారు.



ఎయిడెడ్ పాఠశలాలను మరిచిన పాలకులు..

తెలంగాణ వ్యాప్తంగా ఏయిడెడ్ పాఠశాలలను పాలకులు మరిచిపోయారు. ఇక్కడ ఏయిడెడ్ వ్యవస్థ అనేది ఉందా అన్న అనుమానం వచ్చే విధంగా వ్యవహరిస్తుంది. తెలంగాణ రాష్ట్రం వస్తే విద్యకు పెద్దపీట వేస్తారని అందరూ ఊహించారు. కాని వాస్తవ పరిస్థితుల బిన్నంగా ఉన్నాయి. విద్యారంగానికి కేటాయించే నిధులు సైతం తగ్గిస్తున్నారు. సర్వశిక్ష అబియాన్‌తో పాటు ఇంకా అనేక రంగాలపై శీత కన్ను ప్రదర్శిస్తోంది. ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఏయిడెడ్ పాఠశాలలను బలో పేతం చేయాలని కోరుతున్నారు.

కేరళ తరహాలో .. ఎయిడెడ్ పాఠశాలలను బలోపేతం చేయాలి



తెలంగాణలో ఏయిడెడ్ పాఠశాలలు ప్రభుత్వ అనాధరణతో పాఠశాలలు కూనరిల్లుతున్నాయి. పదవి విర మణతో ఏర్పడిన ఖాళీలను బర్తీ చేయడంలేదు. ఒక్క పాఠ శాలను మూత పడనియ బోమని చెబుతున్న పాల కులు ఎయిడెడ్ పాఠశాలలపై దృష్టి సారించాలి. ఖాళీ లను బర్తీ చేసి కేరళ తరహాలో విద్యా రంగాన్ని బలోపేతం చేయాలి.

- వహీద్‌ఖాన్, యుటీఎఫ్ మాజీ అధ్యక్షులు, నాగర్‌కర్నూల్.

ఉన్న పోస్టులను ప్రభుత్వంలో కలపాలి..

ఏయిడెడ్ ఉపాధ్యాయులు తక్కువ సంఖ్యలో ఉన్నారు. వీరిని ప్రభుత్వ పరిధిలోకి తీసుకోవాలి. తెలంగాణలో స్నేహ పూర్వక పాలన కొనసాగుతుంది. మా పట్ల ఒక సారి పార దర్శకంగా చూడాలి. మేము నిత్యం చస్తూ బతుకుతున్నాం. అనేక సేవలు చేస్తూ... అందరికి బయ పడుతున్నాం. మెడికల్ రీయింబర్స్ ఇవ్వకపోయినా పర్వాలేదు. మమ్ము లను ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గుర్తిస్తే.. మేము ఇంత కంటే ఎక్కువ సేవలు చేస్తాం.

- హరిప్రసాద్ , ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షులు.

నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి

- కేఎల్ఐ కాల్వ తెగిపోవడం అధికారుల నిర్లక్ష్యమే
- పంట పొలాలలో ఇసుక దిమ్మెలు ప్రభుత్వమే తీసివేయించాలి
- కేఎల్ఐకు మరమ్మతులు చేపట్టి రైతులకు నీరందించాలి
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఏ రాములు, కార్యవర్గ సభ్యులు కిల్లె గోపాల్



నవతెలంగాణ - మిడ్జిల్

ఇటీవల మిడ్జిల్ మండలంలో భారీ వర్షాలు రావడంతో మండలంలోని వాడియాల మున్ననూర్ తదితర గ్రామాలలో భారీగా వరదనీరు వచ్చి పంట పొలాలు మునిగిపోయి. రైతులు కష్టపడి పండించిన పంటలు కళ్లముందే మునిగిపోవడంతో రైతులు దుఃఖసాగరంలో ఉన్నారని ప్రభుత్వం వారికి అండగా ఉండి ఎకరాకు రూ.25 వేలు తక్షణమే సాయం అంది ంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, కార్యవర్గ సభ్యులు కిల్లె గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలే జగన్ , రైతు సంఘం కార్యదర్శి జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వాడియాల ,మున్ననూర్, గ్రామ శివారులోని నీటి మునిగిన వరి , పత్తి పంట పొలాలను రైతులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కే ఎల్ ఐ కాంట్రాక్టర్ పనులలో నాణ్యత పాటించనందుకే కాల్వ కోతకు గురికావడంతో వేల పెట్టుబడులు పెట్టి పంట సాగు చేసుకున్న రైతులను ఇసుక దిమ్మలు కమ్మి వేయడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వాడియాల గ్రామ శివారులోని కే ఎల్ ఐ కాల్వ మూడుసార్లు తెగిపోవడంతో రైతులు పంట పొలాలు మునగడంతో పాటు పొలాలు కోతకు గురికావడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కే ఎల్ ఐ కాల్వకట్ట ఇసుకతో కట్ట డంతోనే కోతకు గురైనట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. వర్షం నీరు కే ఎల్ ఐ కాలువలకు రాకుండా అధికారులు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కే ఎల్ ఐ 97 కేఎం పై పన్ దగ్గర కాలు కట్ట తీయిపోవడంతో వాడియాల గ్రామానికి చెందిన రాజేష్ కుమార్ రెండు ఎకరాలు, రాగుల కృష్ణ ఎకరా , దేవాదుల పర్వతాయ ఒక ఎకరా వరి పంట పత్తి పంట ఇసుక మట్టి వచ్చి చేరిందని, దంతల వెంకటయ్య, చెన్నయ్య పంట పొలాలలో ఇసుక దిమ్మలు వచ్చి వరి పంటను పూర్తిగా మునిగి పోయినట్లు తెలిపారు. వరకాల జంగయ్య, , బిర్లా మల్లయ్య బీర్ల రామకృష్ణ , కొండ రామకృష్ణ, చిక్కుడు భీమయ్య రవితేజ వరి పంటలు ఇప్పటికి నీటిలోనే మునిగి ఉన్నాయని తెలిపారు. దుందిబి వాగు నుంచి ఇసుక తరలించడంతోనే వాగు కోతకు గురై చేతికొచ్చిన పంటలు మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు కేఎల్ఐ పనులలో నాణ్యత పాటించాలని డిమాండ్ చేశారు. కేఎల్ ఐ పనులను వెంటనే యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు చేపట్టి కేఎల్ఐ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న వరి పంట వేరుశనగా పత్తి పంటలు నీరు లేక ఎండిపోయే ప్రమాదం ఉందని జిల్లా అధికారులు స్పందించి పనులను నాణ్యతగా చేపట్టి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కే ఎల్ ఐ ప్రాజెక్టు నిపుణులతో కాల్వ పనులు పరిశీలించి తగు నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ ఇరిగేషన్ తదితర అధికారులు నీటి మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులకు పరిహారం చెల్లిస్తామని భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు చిక్కొండ మురళి, చిక్కొండ రాఘవేందర్, నాగయ్య, ఫకీర్ గౌడు పార్వతయ్య, జంగయ్య కృష్ణయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల టీచర్స్ తొలగింపు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలలో విద్యాసంవత్సరం మధ్యలో 6000 మంది పార్ట్ టైమ్ ఉపాధ్యాయుల తొలగింపు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పేదల విద్య పట్ల నిరంకుశంగా వ్యవరిస్తున్న సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి పై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. నిర్ణయం వెనక్కి తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. మహబూబ్ నగర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ గురుకు లాలలో పని చేస్తున్న 6000 మంది పార్ట్ టైం అధ్యాపకులను రాత్రికి రాత్రే తొలగించడం అన్యాయమన్నారు.పార్ట్ ఉద్యోగులను కాంట్రాక్టు ఉద్యోగులగా అప్‌గ్రేడ్ చేస్తామని. ఉన్న అధ్యాపకులను తొలగిస్తే విద్యాసంవత్సరం మధ్యలో పాఠాలు ఎలా చెబుతారని ప్రశ్నించారు.ఇప్పుడు ఉన్న ప్రధాన సబెక్టుల అధ్యాపకులు తొలగిస్తే పాఠాలు ఎవరు చెబుతారని, ఈ నిర్ణయాన్ని విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత తీసుకుని చదువులు లేకుండా చేస్తున్నారని , అలుగువర్షిని కార్య దర్శిగా భాధ్యతలు తీసుకున్న తర్వాత అనేక వివాదాస్పద నిర్ణ యాలు తీసుకుంటున్నారన్నారు. ఆమె తీసుకున్న ఈ నిర్ణయాలు వల్ల కొన్ని గురు కులాలో ప్రిన్సిపాల్ తప్ప మరెవరూ లేరని, తక్షణమే ఈ చర్యలు నిలుపుదల చేయాలని, లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డికి ఘన నివాళి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ ఎమ్మెల్సీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సీనియర్ నేతలు చంద్రకుమార్ గౌడ్, ఎస్పీ.వెంకటేష్, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బీ. మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, విజయ్ కుమార్, సాయి బాబా, అజ్మత్‌అలీ, రాములుయాదవ్, ఆవేజ్, లింగం నాయక్, గంజి ఆంజనేయులు, పీర్‌సాధిక్,తాహెర్, కృష్ణయ్య,, పటేల్ వెంకటేష్, హక్ పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ మృతి

మిడ్జిల్ : మాజీ జెడ్పీటీసీ భీమయ్య గౌడు అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకి భార్య ఇద్దరు, కుమారు ఉన్నారు. రాజకీయాలలో అందరితో కలిసి మెలిసి ఉండేవారని జెడ్పీటీసీ పదవికి భీమయ్య గౌడ్ వన్నె తీసుకొచ్చిన వ్యక్తి అని , వివిధ రాజకీయ పార్టీల నాయకులు అ న్నారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులు ఆయన భౌతికకాయానికి పూల మాలేసి నివాళులర్పించారు.

ఇండ్లు కోల్పోయిన పేదలను ఆదుకోవాలి : ప్రజాసంఘాలు



నవతెలంగాణ - పెద్దమందడి

పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి, జంగమాయిపల్లి, బలిజపల్లి గ్రామాలను బుధవారం తెలంగాణ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల వనపర్తి జిల్లా కార్యదర్శులు పరమేశ్వరచారి, ఏం.ఆంజనేయులు నీట మునిగిన పంట పొలాలను, వర్షాలకు కూలిన మట్టిమిద్దెలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామిరెడ్డిపల్లి గ్రామంలో మనోహర్ రెడ్డి అనే పేద రైతు ఇల్లు భారీ వర్షాలు కురవడం మూలంగా మట్టిమిద్దే కూలి పోయి, వంట సామాగ్రి, బియ్యం, తదితర నిత్యావస ర వస్తువులు పాడైపోయినాయని, ఇల్లు కూలి పోయిన సందర్భంలో రాత్రివేళ నిద్రిస్తున్న భార్యాభర్తలు వారి కుమార్తె వికలాంగురాలు బతికి బయటపడ్డారని అన్నారు. నేటికీ ప్రభుత్వం నుంచి అధికా రులు సందర్శించలేదని వారికి పరిహారం కూడా చెల్లించలేదని అన్నారు. మనోహర్ రెడ్డికి తక్షణమే ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు చేసి తక్షణం ఆర్థిక సహాయం కింద రూ. 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుద్ధారం గండి నుంచి పెద్దమందడి వైపు వెళ్లే బీమా సాగునీరు కాలువ జంగామాయిపల్లి గ్రామ శివారు ఈర్ల చెరువు దగ్గర పైగట్ల నుంచి వచ్చే వాగు వరద నీటికి బీమా కాలువ పై బ్రిడ్జి నిర్మాణాలు చేయకపోవడంతో కేవలం మూడు ఫీట్ల ఎత్తుగల రెండు పైపులనే వేయడం వలన ఈర్ల చెరువు దగ్గర బ్యాంకింగ్ ను ఎత్తు పెంచకపోవడం మూలంగా ఈర్ల చెరువు ముందు భాగంలో ఉన్న దాదాపు 15 మంది రైతుల 35 ఎకరాల వరి పొలాలు నీట మునగాయని, కెనాల్ తెగిపోవడంతో రాజు, నక్క రామా ంజనేయులు భూములు కోతకు గురై పంట నష్టం జరిగిందన్నారు. ఒక వైపు ప్రకృతి వల్ల తీవ్ర వర్షాలు రావటం, మరోపక్క ప్రభుత్వం సాగునీటిపారుదల శాఖ నిర్లక్ష్య ప్రణాళికతో 15 మంది రైతుల 35 ఎకరాల వరి పొలాలు నీట మునిగిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. పంటలు నష్టపోయిన రైతంగానికి ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారాన్ని చెల్లించాలని, ఈర్ల చెరువు దగ్గర భీమా కాల్వకు రెండు వాగుల దగ్గర బ్రిడ్జీ నిర్మాణాలు వెంటనే చేపట్టి బ్యాంకింగ్‌ని ఎత్తు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నక్క రామాంజనేయులు, శివ, రాములు, పుల్లమ్మ లక్ష్మీ, రాధా, గొల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించి రైతులను ఆదుకోవాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - మిడ్జిల్

ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి, పంట రైతులను ఆదుకోవాలని కలెక్టర్ విజయేంద్ర బోయకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు కార్యవర్గ సభ్యులు కీల గోపాల్, జిల్లా కార్యదర్శి జగన్, రైతు సంఘం రాష్ట్ర జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య రైతులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కే ఎల్ ఐ కాల్వ పనులు నాణ్యత లేకపోవడంతోనే కేఎల్ఐ కాలువ తెగడంతో రైతుల పంట పొలాలు వరి, పతి పంటలు మునిగిపోవడంతో పాటు ఇసుక దిమ్మలు వచ్చి పంట పొలాలు కోతకు గురైనవని విన్నవించారు. మునిగిన పంటలను క్షేత్ర స్థాయిలో అధికారులను పరిశీలించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేలు ఇవ్వాలని, ఇసుక దిమ్మలు ప్రభుత్వమే తీసివేయాలని కోరారు. కోతకు గురైన కేఎల్ఐ కాలువను పరిశీలించాలని కోరారు. కే ఎల్ఐ కాంట్రాక్టర్, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ విజయేంద్ర బోయ మాట్లాడుతూ కే ఎల్ ఐ పనులను పంట పొలాలను నేనే పరిశీలించి రైతులను ఆదుకుంటామని అన్నారు. వారి వెంబడి రైతులు చిక్కకొండ మురళి, కొండ రాఘవేందర్, జంగయ్య ఉన్నారు.



బత్తుల సిద్దేశ్వర్ పటేల్‌ను పరామర్శించిన బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు

మహబూబ్ నగర్ : గత 11 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్‌ను బుధవారం గాంధీ హాస్పిటల్ లో బీసీ సమాజ్ రాష్ట్ర అధ్య క్షుడు సంగెం సూర్యా రావు, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం .శ్రీనివాస్ సాగర్ పరామర్శించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్లో ప్రకటించినట్లుగా బీసీ కులగణనను చేశాక 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటించి నేడు ఓటర్ల జాబితా ఆధారంగా ఎలక్షన్లకు పోయేందుకు సిద్ధమవుతున్న సందర్భంగా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, దీక్షలు చేస్తామని హెచ్చరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
2
గురువారం | సెప్టెంబర్ 5, 2024 | www.navatelangana.com

ఊకచెట్టు వాగుకు తగ్గని వరద ఉధృతి

• కుంగిన మేరుడుపల్లి వంతెన



నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం రైల్వే గేటు నుండి నెల్విడి మధ్యలో ఊకచెట్టు మారేడ్ పల్లి వంతెనపై ఉధృతి తగ్గలేదు దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వంతెనపై పేరుకుపోయిన జమ్ము, చెత్తాను అధికారులు బుధవారం అధికారులు జేసీబీ సహాయంతో తొలగించారు. కాగా వంతెనపై నెర్రెలు వచ్చి కుంగి పోయినట్లు గుర్తించారు. నీరు తగ్గినా వంతెనపై భారీ వాహనాలు వెళ్లే పరిస్థితి లేదని కేవలం ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతించాల్సి వస్తుందన్నారు. తహశీల్దార్ అబ్రహాం లింకన్, ఆర్అండ్బీ, పోలీస్ అధికారులు వంతెనను పరిశీలించి రోడ్డుకు ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేశారు. కాగా వారంరోజుల పాటు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పేలా లేవు.

బొల్లిగట్టు వద్ద బ్రిడ్జీ నిర్మించాలి



నవతెలంగాణ-వనపర్తి

భారీ వర్షాలవల్ల తెగిపోయిన పాన్గల్ మండలం బుసిరెడ్డిపల్లి, కేతెపల్లి గ్రామాల మధ్య బొల్లిగట్టు చెరువు అలుగు వద్ద బ్రిడ్జీని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు సూర్యవంశం రాము డిమాండ్ చేశారు. బుధవారం ఆయన గ్రామ యువకులతో కలిసి చెరువు అలుగువద్ద దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు, కుంటలు అలుగులు పారడంతో ప్రజారవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వాటిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

క్రిటికల్ కేర్ యూనిట్ పనులు

యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి



అధికారులతో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి పరిధిలోని నరసింగాయపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ను ను ఆదేశించారు. బుధవారం ఆయన మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, టిఎస్ఎంఐడిసి అధికారులతో కలిసి నర్సింగాయపల్లి వద్ద ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆసుపత్రి ప్రాంగణంలో వర్షపు నీరు నిలవడాన్ని గమనించి ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నిర్మించిన షాపులను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ఈ నెల9న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంటు, ఓపి రూమ్, హై మాస్ట్ లైట్ ప్రారంభించే విధంగా ఏర్పాటు చేయాలని టిజియం ఐడిసి కార్యనిర్వాక ఇంజనీర్ జైపాల్ రెడ్డిని ఆదేశించారు. అనంతరం ఆయన తెలంగాణ డయాగ్నటిక్ హబ్ను సందర్శించి ఇక్కడ ఉన్న సిటీ స్కాన్ సెంటర్ను ప్రభుత్వ ఆసుపత్రికి మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, వైద్యులు తదితరులు ఉన్నారు.

బీసీ బాలుర వసతి గృహాన్ని మార్చండి

ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని మరో భవనంలోకి మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి బీసీసంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డిని ఆదేశించారు. బుధవారం నాగవరంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన వర్షాలకు భవనం కారడంతో విద్యార్థులు ఇబ్బందులను గుర్తించి త్వరలో భవనం మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.

నిబంధనలు పాటించని లేఅవుట్లకు అనుమతులొద్దు

ప్రభుత్వ భూమి ,చెరువు శిఖం, కాలువల పక్కన ఏర్పాటు చేసిన లేవుట్లకు అనుమతులిచ్చేది లేదని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి లేఅవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మై టిజిబి పాస్ ద్వారా వచ్చిన నాలుగు లే అవుట్ దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్ ప్రతిపాదనలు కమిటీ ముందుకు రాకముందే అదనపు కలెక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, రోడ్లు భవనాలు, విద్యుత్ శాఖ అధికారులు సైట్ ఇన్స్పెక్షన్ చేసి చెరువు శిఖం , బఫర్ ఏరియా ,ప్రభుత్వ భూమి ,అసైన్డ్ భూముల్లో, ఉంటే ముందే గుర్తించి లేఅవుట్ తిరస్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం . నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ కార్య నిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ఇరిగేషన్ ఈఈ మధుసూదన్ , రోడ్లు భవనాల శాఖ డీఈ సీతారామస్వామి, టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, విద్యుత్ శాఖ ఈఈ లు సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫీవర్ సర్వే నిర్వహించిన వైద్యసిబ్బంది



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో బుధవారం మండల వైద్య అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి, రక్తనమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఎవరి కైనా జ్వరం, జలుబు లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణశ్రీ, సూపర్వైజర్ విజయ కుమారి ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్ ఏం ఏం భారతి ఆశా కార్యకర్తలు పార్వతి, అనిత పాల్గొన్నారు.

సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు



నవతెలంగాణ -పెబ్బేరు

ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. బుధవారం యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎం శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశ నిర్మాతలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మొహినోద్దీన్, వెంకటేశ్వర్లు, ఈశ్వర్ రెడ్డి, బాలమ్మ శ్రీధర్, ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్, హుస్సేన్, మురళీకృష్ణ, వరలక్ష్మి,కవిత జీవిత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న పలుస శంకర్గౌడ్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. బుధవారం హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శంకర్గౌడ్ను ఉపాధ్యాయ సంఘాల నాయకులు , సాహితీవేత్తలు, కవులు తదితరులు అభినందించారు.

5 తరగతులు + 92 మంది విద్యార్థులు =ఒక గది

• ఇది కిష్టారెడ్డిపేట ప్రాథమిక పాఠశాల దుస్థితి • బిల్లులురాక నిలిచిన భవన నిర్మాణం
• అసంపూర్తి భవనంలో అసాంఘిక కార్యకలాపాలు
• ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు
• పట్టించుకోని పాలకులు



ఒకే గదిలో పాఠాలు వింటున్న విద్యార్థులు



అసంపూర్తిగా ఉన్న తరగతి గదులు

ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం లేక తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతుండగా .. మీ పిల్లల భవిష్యత్ మాది అంటూ కొందరు ఉపాధ్యా యులు తల్లితండ్రులకు భరోసా ఇస్తూ.. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుతు న్నారు.. కానీ అక్కడ విద్యార్థులకు సరిపడ తరగతి గదులు లేక పోవడంతో ఒకే గదిలో ఐదు తరగతుల విద్యార్థులను కూర్చోబెట్టి పాఠాలు చెప్పాల్సిన దుస్థితి నెలకొంది అటు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని కిష్టారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో 1నుంచి5వ తరగతి వరకు కొనసాగుతుండగా ప్రస్తుతం ఐదు తరగతులకు గాను 92 మంది విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడితో పాటు మరో ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారు. కానీ ఒకే గది ఉండడంతో ఐదు తరగతుల విద్యార్థులకు అందులోనే పాఠాలు బోధిస్తున్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పెబ్బేరు నుండి కొల్లాపూర్ వెళ్లే రహదారి పక్కన రెండున్నర ఎకరాల విశాలమైన స్థలంలో 1996లో మూడు గదులతో ఈ పాఠశాల భవనం నిర్మించారు. ఆ భవనం శిథిలావస్థకు చేరుతుండగా 2009లో మరో గదిని నిర్మిం చారు. అది కూడా శిథిలావస్థకు చేరడంతో 2022-23 విద్యా సంవత్సరంలో మరో అదనపు గదిని నిర్మించారు. ప్రస్తుతం దాంట్లోనే ఐదు తరగతులకు చెందిన 92 మంది విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. మరో శిథిల గదిని ప్రధానోపాధ్యా యుడితో పా టు స్టాఫ్ రూం గా కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా చేపట్టిన మన ఊరు.. మన పాఠశాలకు ఈ పాఠశాల ఎంపికకాగా రూ.65 లక్షలు మంజూరయ్యాయి. దీంతో పాత భవనాన్ని పూర్తిగా తొలగించి గతేడాది నాలుగు గదులతో నూతన భవన పనులు చేపట్టారు. కానీ మంజూరైన డబ్బులు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో కాంట్రాక్టర్ పనులను అసంపూర్తిగా వదిలేశాడు.



టాయిలెట్స్ దుస్థితి..

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా..

అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. పాఠశాల సమయంలో కూడా కొందరు అసంపూర్తి భవనంలో జూదం ఆడుతూ మద్యం సేవిస్తూ ఆటకం కలిగిస్తున్నారని ఇందేంటని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తే పాఠశాలలోని సామగ్రిని ధ్వంసం చేస్తూ భయభ్రాంతులకు గురిస్తున్నారని ఉపాధ్యాయులు వాపోతున్నారు. మందుబాబులు మద్యం సేవించి బాటిళ్లు పగల గొడుతుండడంతో విద్యార్థులు గాయాలపాలవుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మూత్రశాలకు వెళ్లే చోట మోకాలలోతో వర్షపు నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పూర్తి చేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల ఇక్కట్లు తొలగించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని తల్లి దండ్రులు కోరుతున్నారు.

ప్రభుత్వ దృష్టిలో ఉంది



కిష్టారెడ్డి పేట ప్రాథమిక పాఠశాలలో చాలా సమస్యలు ఉన్నది వాస్తవం. నూతన భవన నిర్మాణం బిల్లులు రాక ఆగిపో యిన విషయం జిల్లా విద్యాది కారి, కలెక్టర్ దృష్టికి తీసుకుపోయాం. ప్రస్తుతం అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం చివరి దశలో ఉందని, ఇది పూర్తయ్యాక అసంపూర్తి భవనాలకు నిధులు కేటాయిస్తామన్నారు.

– జయరాములు, మండల విద్యాధికారి

సమస్యలను పరిష్కరించండి



ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే స్తోమత లేక ఇక్కడికి పంపిస్తున్నాం. 92 మంది పిల్లలను ఒకే గదిలో కూర్చోబెట్టి పాఠాలు చెబుతున్నారు. టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండడంతో ఆడపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని సమస్యలు పరిష్కరించాలి.

– నేష రాములు, గ్రామస్తుడు

బలోపేతం చేస్తాం



ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల నేదే తమ లక్ష్యమని, పాఠశాలలో అనేక సమస్యలున్నా విద్యార్థులకు మంచి బోధన అందించేందుకు కృషి చేస్తున్నాం. పాఠశాలలో సరైన సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థుల సంఖ్యను మరింత పెంచుతాం.

– చెన్నకేశవులు, ప్రధానోపాధ్యాయుడు

చెప్పినా వినడం లేదు



పాఠశాల ఆవరణలో కొందరు పేకాట ఆడడంతో పాటు, మద్యం సేవిస్తున్నారు. వొద్దని చెప్పినా వినడం లేదు, పోలీసులు దృష్టి సారించి వారిపై చర్యలు తీసుకోవాలి.

-లక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్

బిల్లులు చెల్లిస్తే పూర్తి చేస్తా



పాఠశాల భవనంతో పాటు ప్రహరీ నిర్మాణానికి రూ.65 లక్షలు మంజూరు కాగా ఇప్పట్టి వరకు రూ.45 లక్షల పనులు చేపట్టినా ఒక్క బిల్లు రాలేదు. బిల్లులు చెల్లిస్తే అసం పూర్తిగా ఉన్న పనులను పూర్తి చేస్తా.

– పర్వతాలు, కాంట్రాక్టర్

వరద బాధితులను ఆదుకోవాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్



కూలిన ఇంటిని పరిశీలిస్తున్న జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన, పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఏదుల మండలం చిర్కపల్లిలో ఆయన పార్టీ నాయకులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధితులు, పంటనష్టపోయిన రైతులను కలసి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇండ్లు కూలి పోయిన వారికి తక్షణమే రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి ప్రకటన మేరకు ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ప్రధానమంత్రి హవాజ్ యోజన పథకంకింద కేంద్ర ప్రభుత్వం అలాగే రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు గ్రామాల్లో పర్యటించి పంటనష్టాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. ఒక ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గడ్డి కోపుల్ల మహేష్, రాజశేఖర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం చెల్లించాలి

వనపర్తి రూరల్ : భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులు, ఇండ్లు కోల్పోయిన పేదలకు నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం మరియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు పరమేశ్వర చారి, ఎం ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం వారు పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి, జంగమయ్య పల్లి , బలిజపల్లి గ్రామాల్లో పర్యటించిన ఇండ్లు కూలిపోయిన, పంటనష్టపోయిన రైతులను పరామర్శించి వివరాలను సేకరించారు. ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలన్నారు. ఈర్ల చెరువు దగ్గర భీమా కాల్వకు రెండు వాగుల దగ్గర బ్రిడ్జి నిర్మాణాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్క రామాంజనేయులు, శివరాములు, పుల్లమ్మ, లక్ష్మీ రాధ, గొల్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూర్: వర్షాల వలన నష్టపోయిన వారిని ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో బుధవారం తాసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని పదుల సంఖ్యలో ఇండ్లు కూలిపోయాయని వందల సంఖ్యలో ఇండ్లు దెబ్బతిన్నాయనిక్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి పంట నష్టపోయిన రైతులకు లక్ష చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, ఇండ్లు పడిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు భారతీయుడు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల: వర్షాల వల్ల పంటలు నష్ట పోయిన రైతులకు ఎకరాకు 25 వేల నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి బాల్రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పార్టీ నాయ కుల తో కలిసి మండల పరిధిలోని కల్వరాలలో తెగిపోయిన భీమ కాలువను పరిశీలించి తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్రెడ్డి మాట్లాడుతూ వర్షాల వల్లపంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేలు నష్ట పరిహారం చెల్లించాలని, వరదల్లో కొట్టుకుపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. కాలువ తెగిపోయి ఐదు రోజులు అవుతున్నా మరమ్మతులు చేపట్టకపోవడం చాలా దారుణమన్నారు. మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణారావు స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కూలిపోయిన కుటుంబానికి పది వేల రూపాయలు చెల్లించి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసీల్దార్ కృష్ణమూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, వెంకటేశ్వర గౌడ్, నక్క ఆంజనేయులు, వెంకన్న గౌడ్, నరసింహ , కృష్ణయ్య , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న వ్యా.కా.స.నాయకులు



ఆత్మకూర్ తహసీలార్దక్ వినతి పత్రమిస్తున్న నాయకులు



వీపనగండ్లలో కాలువను పరిశీలిస్తున్న నాయకులు

కూలిన ఇండ్ల పరిశీలన

నవతెలంగాణ- మదనాపురం

మండల కేంద్రంతో పాటు కొన్నూర్ తండా, దుప్పల్లిలో వర్షాల వల్ల కూలని ఇండ్లను బుధవారం అధికారులు, నాయకులు పరిశీలించారు. మండల కేంద్రానికి చెందిన వడ్ల శేఖర్ ఇల్లు పూర్తిగా కూలిపోయింది. అదే విదంగా దుప్పల్లి గ్రామానికి చెందిన వహీద్, వెంకటేశ్వర్ రెడ్డి ఇండ్లు పడిపోయాయి. ఆయా ఇండ్లను మండల రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తానని తెలిపారు. దుప్పల్లిలో మాజీ సర్పంచ్ చుక్క శివశంకర్ బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం నిరుపేదల ఇండ్లను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, నాయకులు ప్రవీణ్చారి, రామ్ చందర్, మహేందర్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి మీ అకౌంట్ కు సంబంధించి వచ్చే ఫోన్ కాల్స్ ని నమ్మవద్దని, అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి వివరాలను అడిగితే చెప్పవద్దని,మీకు లాటరీ తగిలిందని మీ అకౌంట్ కు సంబంధించిన వివరాలు తెలపండి అని అంటే అట్టి మాటలు నమ్మవద్దని పేర్కొన్నారు. మీ ఆధార్ కార్డు లేదా మీ క్రెడిట్ కార్డు లేదా మీ బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేస్తున్నామని అప్డేట్ గురించి మిమ్మల్ని ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంప్రదిస్తే నమ్మవద్దని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది హెచ్ బాలేశ్వర్ రెడ్డి, సురేందర్, రామకృష్ణ, స్వర్ణలత ప్రయాణికులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలు

నవతెలంగాణ- వీపనగండ్ల



నిరంజన్ భాస్కర్

ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం గోపాల్ దిన్నె గ్రామ శాఖ కార్యదర్శులు నిరంజన్, భాస్కర్ అన్నారు. బుధవారం గోపాల్దిన్నె గ్రామంలో సీపీఎం గ్రామ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలో పార్టీ మండల కార్యదర్శి బాల్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మొదటి శాఖ కార్యదర్శిగా నిరంజన్, రెండవ శాఖ కార్యదర్శిగా భాస్కర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు ప్రభుత్వ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న డా. ప్రసన్న జూలై 5వ తేదీన మహబూగర్ నుంచి ఆత్మకూరుకు బస్లో వస్తుండగా తన సెల్ ఫోన్ పోయింది. వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా ఆత్మకూరు పోలీసులు సిఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫోన్ నంద్యాలలో ట్రేస్ చేసి స్వాధీనం చేసుకొని బుధవారం డాక్టర్ ప్రసన్నకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

బాధితకుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామానికి చెందిన బ్యాంకు కృష్ణయ్య ఇటీవల మృతి చెందాడు. బ్యాంకులో వర్కర్గా పని చేసే కృష్ణయ్య చుటుపక్కల గ్రామాలకు చెందిన వారికి అవసరైన సేవలందించే వాడు దీంతో పాతపల్లి గ్రామస్తులు మాజీ సర్పంచ్ రవీందర్నాయుడు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరిమర్శించి రూ.40వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎం.నగేష్, పి.రామచంద్రయ్య, ఎం.వెంకటయ్య, ఎం.రాముడు, పి. ఉషనయ్య, బి.ఉషనయ్య, కే.శ్రీనివాస్ గౌడ్, జి.శ్రీరాములు, ఎం. బీచుపల్లి, పి.మహేష్ , ఎం.రాజశేఖర్, జి,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

తెగిన భీమా కాలువ పరిశీలన

నవతెలంగాణ- వీపనగండ్ల

భారీ వర్షాలకు మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో తెగిన భీమ కాలువను బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వల్లభాపురం నారాయణరెడ్డి, పానగల్ సింగల్ విండో మాజీ అధ్యక్షులు బాల్రెడ్డి పరిశీ లించారు. రైతులకు ఇబ్బందులు కలవకుండా తక్షణమే భీమా కాలువ మరమ్మతులు చేపట్టి సాగునీరు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, చక్ర వెంకటేష్, వెంకటరాజయ్య, రమేష్ గౌడ్, హుస్సేన్ ,తిరుపతయ్య, అఖిల్ పాల్గొన్నారు

బాధితుడికి సహాయం



నవతెలంగాణ - ఆత్మకూరు

పట్టణంలోని 4 వార్డు విద్యానగర్ కాలనీకి చెందిన కుర్వ బాలప్ప ఇల్లు వర్షాలకు కూలిపోయింది. దీంతో స్థానిక నాయకులు మాజీ వార్డు సభ్యులు కుర్వలక్ష్మన్న మున్సిపల్ చైర్పర్సన్ గాయిత్రికి సమాచారం ఇవ్వడంతో బుధవారం ఆమె బాధితుడికి కుర్వ సంఘం కమ్యూనిటీ హాల్లో పునరావాసం కల్పించి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్ యాదవ్, రావుల వెంకటేష్, మల్లమ్మ ,బాలమ్మ, కర్రెమ్మ, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | సెప్టెంబర్ 05, 2024 | www.navatelangana.com

ధర్మ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



దళిత యువకుడు పై దాడి చేసిన ధర్మా రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి బత్తినిరాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగు శాంబ గద్వాల జిల్లా, గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన మాల్దా కల్ అనే దళిత వ్యక్తి అదే గ్రామానికి చెందిన ధర్మారెడ్డి అనే వ్యక్తి దగ్గర రూ.20 వేలు అప్పు చేశాడు. ప్రతీ సంవత్సరం దానికి వడ్డీ కడుతూ వస్తున్నాడు. అప్పు చెల్లించాలంటూ ఇంటికొచ్చి అడగగా 15 రోజులు గడువు ఇవ్వాలని ధర్మారెడ్డినీ ప్రాధేయపడినా వినలేదు. కాళ్ళ మొక్కిన కనికరించలేదు. అంగీ బట్టి గ్రామస్తు లు అందరు చూస్తుండగా లాగి మాదిగ లంజా కొడకా అంటూ చెంపపైన కొడు తూ దాడి చేశాడు. పైసలు కట్టకపోతే పెట్రోల్ పోసి కుటుంబం మొత్తం తగలబె డతాని హుకుం జారీ చేశాడు. ఎక్కడ దొరికితే అక్కడ దాడి చేస్తానని బెదిరిం చారు. కేవలం దళితుడు వీడు బలహీనుడు మనల్ని ఏమి చేయలేడనే దాడులు చేస్తున్నారు. ఇలాంటి అహంకారులకు పోలీసులు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కావున పై అధికారులు స్పందించి వెంటనే చర్య తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ మండల నాయకులు సంజు, సాయి, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం సున్నపుతాండకు చెందిన గిరిజన బీఆర్ఎస్ నాయకు లు సీతారాం నాయక్ మంగళవారం పొలం దగ్గర విద్యుత్తు ప్రమాదంలో మర ణించారు. విషయం తెలిసి మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి బుధవారం వారి పార్థివ దేహానికి పూల మాలతో నివాళులర్పించారు. వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలున్నారు.

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-వంగూరు

సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఈసీహెచ్ఓ సుధాకర్ తెలిపారు. బుధవారం కస్తూరిబా బాలికల పాఠశాల వంగూరులో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వర లక్షణాలు ఉన్న వారికి రక్త పరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మేషక్, ఉపాధ్యాయులున్నారు.

నేడు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కందనూలు

పట్టణంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం అవోపా వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సన్మానం చేయను న్నట్లు అవోపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లగిశెట్టి కోదండరాములు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌జేఆర్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో ఉంటుందని, ఈ కార్యక్రమానికి పట్టణంలో ఉన్న ఆర్యవైశ్య ప్రభుత్వ, ప్రైవేటు అధ్యపకులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, డీఈఓ గోవిందరాజులు హాజరవుతున్నట్టు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన రాజుగాని ఆంజనేయులు బుధవా రం అనారోగ్యంతో మృతి చెందారు. విష యం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు నేరాలపల్లి మనోహర్ కుటుంబ సభ్యు లను పరామర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంత్య క్రియలకు కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయన్ని అందించారు.

'పేదల ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి'

నవతెలంగాణ-ఊరుకొండ



ఆపదలో ఉన్న బడుగు బలహీ న వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటున్న పేదల ఆపద్బాం ధవుడు జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. బుధవారం మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మెక్కొండ లక్ష్మమ్మ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విష యం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్ర మంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ గోవిందు, శ్రీనివాస్ యాదవ్, నాయ కులు మల్లెకేడి హరీష్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివానంద యాదవ్, నాయకులు కృష్ణ ముదిరాజ్, చంద్ర రెడ్డి, అంజయ్య యాదవ్, మల్లయ్య యాదవ్, వెంకటయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

'మొక్కలతోనే మానవ మనుగడ'

నవతెలంగాణ-వెల్దండ

మొక్కలతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని బైరాపూర్ మాజీ సర్పం చ్ దార్ల కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బైరాపూర్‌లో ఆయన ఆధ్వర్యంలో గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నరసింహ, మల్లేష్, కోటయ్య, కొండల్, ముత్యాలు, ఎల్లయ్య, సత్యం, జంగయ్య, మహేష్ ఉన్నారు.

ధరణి పోర్టల్‌ను ఎత్తివేయాలని ధర్నా

నవతెలంగాణ-తాడూర్



ధరణి పోర్టల్‌ను ఎత్తివేయాలని డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో తహసి ల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధరణి పోర్టల్‌ను తక్షణమే ఎత్తివేసి రైతులకు న్యాయం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యం లో తాడూరు తహసీల్దార్ కార్యాలయంలో బాధిత రైతులతో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము భరత్ మాట్లాడుతూ ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాల వల్ల పై రవి యదేచ్ఛగా కొనసాగుతుందని నిజమైన లబ్ధిదారుల రైతుల భూములు వేరే రైతుల, లేదా పైరవీకారుల పేరు మీద పడి నాన్న అవస్థలు రైతాంగం ఎదుర్కొం టున్న సంవత్సరాలు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న నిజమైన రైతులకు న్యాయం జరగక ఆవేదనతో తీవ్ర మనోవేదనతో రైతాంగం ఉన్నదని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇన్చార్జి తాసిల్దార్ మహమ్మద్ అలీకి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు కొ్ట్ర బాలు, కొమ్ము చంద్రయ్య వెంకటయ్య, రైతులు మాసయ్య, జంగయ్య పార్వతమ్మ, హుస్సేన్ సాములు దేవేందర్ పరుష రాములు ఎల్లయ్య లక్ష్మయ్య రాములు, నరసిం హ కృష్ణయ్య పెద్దయ్య, బంగారయ్య, కాశన్న, నిరంజన్ పాల్గొన్నారు.

నూతన అధ్యక్షురాలుగా అర్చన

నవతెలంగాణ-తెలకపల్లి

మండల సమాఖ్యను ఏ గ్రేడ్ లో వచ్చే విధంగా కృషి చేస్తానని మండ ల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అర్చన అన్నారు. బుధవారం మండ ల కేంద్రంలోని శ్రీశక్తి భవనంలో మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావే శంలో మండల మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా అర్చన, కార్య దర్శిగా రేణుక, కోశాధికారిగా అమృత, ఉపాధ్యక్షురాలుగా బాలచ మ్మ, సహాయ కార్యదర్శిగా గాయత్రి లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీ నిరంజన్ సీసీలు సుజాత నిరంజన్ గ్రామ సంఘం అధ్యక్షురా లు కార్యదర్శులు సుగుణమ్మ, రామ చంద్రమ్మ, రమాదేవి, అలివేల, శశికళ, సఖి, రాములమ్మ, రేణమ్మ, ఈశ్వరమ్మ, మల్లమ్మ, అకౌంటెంట్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : డీఎస్పీ

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్



ప్రజలందరూ వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరు పుకోవాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం సర్కిల్ స్థాయి పీస్ కమిటీ సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులతో పాటు ముస్లిం మత పెద్దలతో అభిప్రాయాలను సేక రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎవరి మనోభావాలను దెబ్బతీయకుండా ఎవరి పండుగలు వారు చేసుకుంటే బాగుంటుందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినాయక మండపాల నిర్వాహకులు మండపం వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. గణేష్ నిమజ్జనం రోజు ప్రజలు పోలీసులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కల్వకుర్తి సీఐ నాగార్జున, వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై మాధవరెడ్డి, వంగూరు ఎస్సై మహేందర్, ఊరుకొండ ఎస్సై వీరబాబు, చారకొండ ఎస్సై వెంకట్ రెడ్డి, విద్యుత్ ఏఈ శ్రీనివాస్ నాయక్, మున్సిపల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్ / కొల్లాపూర్

వరద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చా రు. మూడు రోజుల క్రితం కురిసిన అతి భారీ వర్షాలతో నాగర్‌కర్నూల్ జిల్లా అతలాకుతలమై, ఆస్తి, పంట నష్టం జరిగిన నేపథ్యంలో మంత్రి బుధవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరధి లోని చౌటబెట్ల, నర్సింగరావుపల్లి, తాళ్ల నర్సింగాపూర్ గ్రామాల్లో ముంపుబారిన పడ్డ పంట పొలాలు, కోతకు గురై న రోడ్లను, తెగిపోయిన బ్రిడ్జిలను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు చూడని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లా ల్లో వరద బీభత్సంతో ప్రాణనష్టం జరిగిందన్నారు. ఇంతటి విపత్తుపై తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించి, సాయాన్ని ప్రకటిం చాలని కోరారు. అలాగే మండలం పరిధిలో నార్లాపూర్, ముక్కిడిగుండం మధ్యలో ఉన్న పెద్ద వాగుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జిని ముక్కిడిగుండం సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బి.బాలపీరు బుధవారం పరిశీలించారు. కార్యక్ర మంలో పాత్లావత్ బిక్య నాయక్, కోడావత్ శ్రక్రు, నిరంజన్, తోకల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండలంలోని కల్వకోలు గ్రామంలో వర్షాలతో దెబ్బతిన్న పంటలను కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం పరిశీలించారు. కల్వకోలు గ్రామంలోని మహిళా రైతు సాకలి మణెమ్మ పంట పొలాలను పరిశీలించి వరి పంట సాగు చేసిన విస్తీర్ణం, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో గ్రామస్తులతో కలిసి పరిశీలించాడు. వరి పంట పొలాల్లో తిరుగుతూ జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు ఆయన సూచిం చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర శేఖర్, మండల వ్యవసాయ అధికారి శిరీష, ఏఈఓ ముజీబ్, రైతులు తదితరులు ఉన్నారు.



కందనూలు : వట్టెం రిజర్వాయర్ దగ్గర పంప్ హౌస్ లు నీటిలో మునిగిపోవడానికి ప్రధానమైన కారణం మెగా కంపెనీ నిర్లక్ష్యం కనిపిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. బుధవారం వట్టెం రిజర్వాయర్ పంప్ హౌజ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడవ ప్యాకేజీలో పనులు చేస్తున్న మెగా కంపెనీ యాజమాన్యం పర్యవేక్షణ కొరవడం వల్ల శ్రీపురం దగ్గర టన్నెల్ సొరంగం దగ్గర గండి పడిందని సకాలంలో గుర్తించకపోవడం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకపోవ డం వల్లనే నీళ్లు చేరుకున్నాయని తగిన జాగ్రత్తలు తీసుకుని ఉంటే పంపు హౌస్‌లోకి నీరు చేరే అవకాశం ఉండేది కాద న్నారు. శ్రీపురం దగ్గర టన్నెల్ దగ్గరపడిన గండిని ముందే ఇరిగేషన్ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి బలహీనం గా ఉన్న దాన్ని మట్టితో నింపాలసి ఉండిందని ఈరోజు నష్టం జరిగి ఉండేది కాదన్నారు. జరిగిన నష్టాన్ని మొత్తాన్ని అంచనా వేసి పనులు నిర్మిస్తున్న మెగా కంపెనీ నుండే జరి గిన నష్టాన్ని వసూలు చేసి నష్ట నివారణ చర్యలు చేపట్టాల ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు కందికొండ గీత, జిల్లా నాయకులు అశోక్ , మధు, తారా సింగ్ శివరాం పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : అకాల వర్షాలకు ఇల్లు కూలిన పేదలను ప్రభుత్వం ఆదుకొని తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని మండల మహాసభల సందర్భంగా ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కొన్ని వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, తక్షణమే ప్రభుత్వం ఆ రైతులను గుర్తించి ప్రతి ఎకరానికి రూ.20వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, శాఖ కార్యద ర్శి తిమ్మస్వామి, రాజు, లక్ష్మణ్, బి.శ్రీనివాసులు, రాము, గోవిందు, లక్ష్మి, రాజశేఖర్, ఖాదర్, చిట్టెమ్మ, కృష్ణ ఉన్నారు.



ఉప్పునుంతల : మండలం పరిధిలోని కంసానిపల్లి గ్రామ రైతుల పత్తి, వరి నీట మునిగిన పంటలను బుధవా రం తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా కమిటీ సభ్యు లు మాచర్ల కిష్టయ్య, మండల రైతు సంఘం నాయకులు భయ్య బొందయ్య, మాచర్ల రాములు, బయ్య నరేష్‌లు పరిశీ లించారు. కార్యక్రమంలో తెలంగాణా వ్యవసాయ కార్మిక జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండలంలోని పెద్దూరు, పెద్దపల్లి, గౌరెడ్డి పల్లి, మదనాపురం తదితర గ్రామాలలో బుధవారం సీపీఐ ప్రతినిధి బృందం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాల నరసింహ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, తెలకపల్లి మండల కార్యదర్శి రవీందర్, జిల్లా సమితి సభ్యులు బండి లక్ష్మీపతి, రైతులు లింగం, బిచ్చలు, కురుమయ్య, శివ, కృష్ణ, సుధాకర్, బండి శ్రీను, కె.శివకృష్ణ పాల్గొన్నారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి : కలెక్టర్

నవతెలంగాణ-కొల్లాపూర్

వైద్యులు అందుబాటులోఉండి రోగులకు మెరు గైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కొల్లాపూర్ నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ అధికారుల కు పలు సూచనలు, సలహాలు చేసి ఔట్ పేషెంట్ విభాగాలను, ల్యాబ్, ఐపి వార్డు, ఫార్మసీ, పిడియాట్రి క్ వార్డు, ఐసీయూ, ఎంఐసీయూ విభాగాలను పరిశీ లించారు. అనంతరం రామాపురంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.అదే ప్రాంగణంలో నూతనం గా నిర్మిస్తున్న వంద పడకల ఆస్పత్రిని పరిశీలిం చారు. అనంతరం సోమశిలలో పర్యాటకులకు కావా ల్సిన సౌకర్యాలను పరిశీలించి, మరుగుదొడ్ల నిర్మాణా నికి కావాల్సిన స్థల సేకరణ కొరకు అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆస్పత్రి పర్యవేక్ష కులు డా.శ్రీనివాసులు, కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజ్, కొల్లాపూర్ తహసిల్దార్ విష్ణువర్ధన్, వైద్యులున్నారు.





కందనూలు : ఒకే రకమైన పంట సాగు చెయ్య కుండా రైతులు అధిక ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ మండ ల పరిధిలోని గన్యాగుల గ్రామంలో ఎద్దుల నరసిం హారెడ్డి రైతు తన 18ఎకరాల పొలంలో సాగు చేస్తు న్న ఆయిల్ పామ్ సాగును కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి జగన్, నాగర్‌కర్నూల్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి చంద్ర శేఖర్, కొల్లాపూర్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి లక్ష్మ ణ్, ఎంపీడీవో కోటేశ్వర్, రైతులున్నారు. అనంతరం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ ముగింపు సంబరాల సంద ర్భంగా ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం తరపున ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబి రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు నేతాజీ గౌడ్, వెంకట్, కేశవులు, గోవర్ధన్, విజయ్ గౌడ్, మల్లేష్, రాజు, కపిలవాయి రాజు, వెంకటేష్, నిర్మల దేవి, బూషిపాగ శ్రీను, వీరేందర్ గౌడ్, రెడ్‌క్రాస్ కార్యదర్శి రమేష్ రెడ్డి, కుమార్, డాక్టర్ రోహిత్, సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్లా ఖాన్, ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

మట్టి గణపతే మహాగణపతి : కలెక్టర్

కందనూలు : మట్టి గణపతే మహాగణపతి అని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతుల ను ప్రతిష్టించి పూజించాలని తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా పర్యావరణాన్ని కాపాడాలన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లో కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కార్యాల యం వారు రూపొందించిన గోడ పత్రికలను ఆవి ష్కరించారు.కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నజీమ్ అలీ అప్సర్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సజీనా మహ మ్మద్, తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్ పట్టణ శాఖ కార్యదర్శిగా ఎండి.సలీం

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ పట్టణ శాఖ కార్యదర్శిగా ఎండి.సలీం నూతన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) కొల్లాపూర్ పట్టణ మహాసభ వెంకట్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, మండల కార్యదర్శి బి.శివవర్మ హాజరయ్యారు. వారి సమక్షంలో నూతన కార్యదర్శిగా ఎండి.సలీం, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తాడూర్

అల్లాపూర్-తాళ్లపల్లికి మట్టి రోడ్డును బీటి రోడ్డుగా మార్చాలని, అల్లాపూర్ గ్రామానికి లింకు రోడ్డులు గ్రామీణ ఉపాధి హమి ద్వారా నక్ష ప్రకారం రోడ్డు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటి కాశన్న డిమాండ్ చేశారు. తాడూరు మండలం అల్లాపూర్‌లో అల్లాపూర్ నుండి తాళ్లపల్లి కొరకు మట్టి రోడ్డు గుంతల గుంతలుగా అయ్యిందని, దీని వెంటనే బీటి రోడ్డుగా మార్చాలన్నారు.ప్రస్తుతం గుంతలుగా ఉన్న రోడ్డుకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా గుంతలు గుంతలుగా ఉన్న రోడ్డు మట్టి కొట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాపూర్ నుండి గుట్టలపల్లి రోడ్డు, అల్లాపూర్ నుండి వెంకటాపూర్, అల్లాపూర్ నుండి పోల్మూర్ గ్రామాలకు నక్ష ప్రకారం గ్రామీణ ఉపాధి హమి ద్వారా మట్టి రోడ్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన గ్రామాలకు లింక్ రోడ్డు లేకపోవ డం చాలా దారుణమన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన గ్రామాల్లో దారి లేకపో వడం దారుణమన్నారు. కార్యక్రమంలో రైతులు బాలయ్య, మధు, శివ, పరశు రాం, కృష్ణ, చంద్రయ్య పాల్గొన్నారు.

హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కందనూలు

హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం. తారాసింగ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్ట ల్‌ని సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. హాస్టల్ 3నెలలు గడిచిన నేటి కూడా దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు ఇవ్వలేదని విమర్శించారు. తక్షణ మే హాస్టల్ విద్యార్థులకు పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ హాస్టల్‌ను తక్షణమే ప్రారంభించాలన్నారు. గిరిజన హాస్టల్ లేక పోవడం వల్ల గిరిజన విద్యార్థులు విద్యకు దూరమ య్యే పరిస్థితి ఏర్పడింద న్నారు. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఏ కేటగిరికి చెందిన విద్యార్థులను ఆ హాస్టల్లోనే సీట్లు ఇస్తున్నారని, ఇతర సీటు ఇవ్వకపోవడం వల్ల గిరిజన విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున తక్షణమే జిల్లా కేంద్రంలో గిరిజ న సంక్షేమ హాస్టల్‌ను కాలేజీ మేనేజ్‌మెంట్ హాస్టల్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, శిథిలావస్థలో ఉన్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో చరణ్, చందులాల్, నవీన్, సాయిచరణ్ , దినేష్ పాల్గొన్నారు.

దుకాణంలో చోరీ.. కేసు నమోదు

నవతెలంగాణ-తెలకపల్లి

ఫర్టిలైజర్ దుకాణంలో చోరీ చేసిన సంఘటన మండలంలో చోటు చేసు కుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రం లోని శతాక్షి ఫెర్టిలైజర్స్ షాపులో మంగళవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు చొరబడి సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేసి కౌంటర్‌లో ఉన్న రూ.16వేలు, సీసీటీవీ హార్డ్ డిస్క్‌ను ఎత్తుకెళ్లినట్లు ఎస్సై తెలిపారు. దుకాణం యజమాని కొత్తపల్లి మధుకర్ రెడ్డి బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ఎస్సై తెలిపారు.

రుణమాఫీ కానీ రైతులు సహకరించాలి

- ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారిని మంజుల

నవతెలంగాణ-ఊరుకొండ

మండలంలోని అన్ని గ్రామాల రైతు సోదరులు రుణమాఫీ కానట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారిని సంప్రదించి అన్ని విధాలుగా సహకరిం చాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారిని మంజుల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రుణమాఫీ కానీ రైతుల ద్వారా వివిధ రకాల పత్రాలు తీసుకొని రైతు రుణమాఫీ సైట్ ద్వారా నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డు లేని రైతన్నలు.. రుణమాఫీ మంజూరు కానీ రైతులు.. కుటుంబ నిర్ధారణ చేయాల్సి ఉందని, కావున రైతు సోదరులు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దకు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, పంట రుణాలు తీసుకున్న బ్యాంకు అకౌంట్ పాస్ బుక్, కుటుంబంలోని సభ్యులందరి ఆధార్ కార్డులు, రెవెన్యూ స్టాంప్ తప్పని సరిగా తీసుకొని రావాలని సూచించారు. మండలంలో ఇప్పటివరకు 70శాతం రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరించామన్నారు. తప్పని సరిగా పంట రుణం తీసుకున్న రైతు ఉండాలని, రైతు ఫోటో యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రేషన్ కార్డు కలిగి ఉండి 2లక్షల లోను పైబడిన రైతులు ఎలాంటి పత్రాలు ఇవ్వవలసిన అవసరం లేదని, వారికి త్వరలోనే రుణమాఫీ డబ్బులు జమ అవుతాయని వివరించారు. సతాయిస్తున్న రుణమాఫీ సైట్.. వేచి చూస్తున్నా రైతన్నలు. ఊరుకొండ మండల కేంద్రంలోని రైతు వేదికల బుధవారం నిర్వహించిన రుణమాఫీ కానీ రైతుల వివరాలు అప్లోడ్ చేయడంలో రైతు రుణమాఫీ సైట్ పలుమార్లు సతాయించి.. మొరాయించడం తో సంబంధిత వ్యవసాయ అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతన్నలందరూ గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి రైతు రుణమాఫీ సైట్ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

హిందూ, ముస్లింలు శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్లో ఎస్పీ పట్టణంలోని వివిధ మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 7న వినాయక చవితి, 17న మిలాద్ ఉన్ నబి పండుగలు హిందూ, ముస్లింలు జరుపుకోనున్నారు. పండుగలను శాంతి యుత వాతావరణంలో జరుపుకొనుటకు పట్టణంలో ని మత పెద్దలంతా ఒక శాంతి కమిటీ ఏర్పాటు చేసు కోవాలని వారికి సూచించారు. పట్టణంలో గణేష్ విగ్రహాలు నిలబెట్టు స్థలాలు ఇతర మతాలకు చెంది నవి కాకుండా, సమస్య లేకుండా చూసుకోవాలన్నా రు. ఈ నగరంలో మునుపు ఎలాంటి గొడవలు లేకుండా మతసామరస్యంగా పండుగలు నిర్వహిం చుకున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అయినను మారి న పరిస్థితులను బట్టి ప్రముఖ వ్యక్తులతో, మత పెద్ద లతో ముందస్తుగా ఒక శాంతి కమిటీ ఏర్పాటు చేసు కోవడం అన్ని విధాల మంచిదన్నారు. విగ్రహ కమిటీ నిర్వాకులు అందరూ ఒకేరోజు గణేష్ నిమజ్జనం నిర్వహించే ఏర్పాటు చేసుకుంటే బందోబస్తుకు ఇబ్బంది ఉండదన్నారు. నిమజ్జన సమయంలో ఎల క్ట్రికల్ లైనువైర్లు తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. విగ్రహాల ప్రాంగణంలో మంచి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, పెడత్రోవను తలపించు డీజే పాటలతో నిర్వహించొద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ కనకయ్య, ఎస్సై గోవర్ధన్, పోలీస్ సిబ్బంది, నారాయ ణరెడ్డి, మజీద్ కమిటీ సభ్యులు పాష, పాస్టర్ సంపత్ కుమార్, సుధాకర్ రెడ్డి, హనీష్, విల్సన్ మత పెద్దలు పాల్గొన్నారు.



యుడైస్ ప్లస్ పూర్తి సమాచారాన్ని అంతర్జాలంలో నమోదు చేయాలి

- ఎంఈఓ చంద్రుడు నాయక్

నవతెలంగాణ-తెలకపల్లి

యుడైస్ ప్లస్‌లో డాటా క్యాప్చర్ ఫార్మాట్ 2024-25లో పాఠశాలకు సంబంధించిన పూర్తి సమగ్ర సమాచారాన్ని అంతర్జాలంలో నమోదు చేయాలని మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించిన ప్రధానోపా ధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ నవం బర్ 19న నిర్వహించే 3వ, 6వ, 9వ తరగతి చదు వుతున్న విద్యార్థులకు నిర్వహించే న్యాస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ప్రధానోపాధ్యా యులకు సూచించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ రాజశేఖర్‌రావు యూ డైస్ ప్లస్‌లో డీసీఎఫ్‌కు సంబం ధించిన అన్ని విషయాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రధా నోపాధ్యాయులకు అవగాహన కల్పించారు.



అనంతరం నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులం దరూ తొలిమెట్టు, ఎల్‌ఐపి కార్యక్రమాలను పకడ్బం దిగా అమలు చేస్తూ విద్యార్థులలో కనీస విద్యా సామర్థ్యాలు పెంపొందించేలా బోధించాలని సూచిం చారు. అలాగే తెలంగాణ విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నైజేషన్ యాప్ నందు ప్రతిరోజు ఉదయం విద్యార్థుల హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు సుధాకర్ రెడ్డి, సుఖజీవన్ రెడ్డి, చల్మా రెడ్డి, శ్రీనివాసులు, నరహరి, ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్యం నుండే బలంగా ఉండాలి : సూపర్వైజర్



నవతెలంగాణ-తాడూర్

బాల్యం నుండే బలంగా ఉండాలని తాడూర్ మండల అంగన్వాడీ సూపర్వైజర్ వనజ అన్నారు. మండల పరిధిలోని అల్లపూర్‌లో పోషణ మాసం అంగన్వాడీ సెంటర్లలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి హాజరై మాట్లాడుతూ బలమైన పోషక ఆహారాలు అందితేనే విద్యార్థులు పెద్దవారైనా ఇంకా కూడా బలంగా ఉంటారన్నారు. అందులో భాగంగానే అంగన్వాడీ సెంటర్లలో సెప్టెంబర్ మాసంలో పోషక మాసంగా నిర్వహించడం జరుగు తుందని, ఇంతటి చక్కటి అవకాశాన్ని పిల్లలు పిల్లల తల్లిదండ్రులు మరి ఇతరులకి అవగాహన కల్పించ డం జరుగుతుందన్నారు. అదేవిధంగా బరువు తక్కు వగా ఉన్న పిల్లలకు తూకం వేసి వారికి తగిన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందియడం జరుగు తుందన్నారు.ఈ అవకాశాన్ని పిల్లలకు తల్లిదండ్రులు కల్పించాలని అందుకు ప్రతి తల్లిదండ్రి విధిగా అంగ న్వాడీ సెంటర్లకు పంపించే బాధ్యత తీసుకోవాలని, అదేవిధంగా ఆటపాటలతో బొమ్మలతో చక్కటి వాతా వరణంలో పిల్లల బాల్యం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, పిల్లలు పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : పోషక లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఐసీడీఎస్ సూపర్వైజర్ బాలమణి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు ఇప్పలపల్లి గ్రామంలో పోషణ మాసం కార్యక్ర మ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అంగన్వాడీ సూపర్వైజర్ బాలమణి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల ఒకటి నుండి 30 వరకు పోషణ మాసం చేపట్టాలని తెలిపారు. బాలిం తలు, గర్భిణీలు ప్రతి సీజన్‌లో దొరికే ప్రతి పండ్లను తీసుకోవాలని, అలాగే ప్రతిరోజు పప్పుతోపాటు ప్రతి ఆకుకూరలను ఆహారంలో తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లలో దొరికే పాలు, గుడ్లు, బాలా మృతం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శారద, పద్మ, సువర్ణ, ఏఎన్ఎం చంద్రకళ, ఆశా వర్కర్లు, బాలింతలు పాల్గొన్నారు.





అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్

నవ తెలంగాణ - ఊట్కూర్

పోషణ అభియా న్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ఉట్కూర్ లోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆరోగ్య సలహాలను ఇస్తూ ఆహారంలో ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి ఎటువంటి ఆహారం తీసుకోవాల విషయాలను ఇన్చార్జి డాక్టర్ భవాని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు . ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు బరువు ఎత్తు చూడడం జరుగు తుందని, దీన్ని ఆధారంగా వయసుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు ఉన్నారా లేదా అనే విషయాన్ని గ్రహించి వారికి బాలామృతం ,బాలామృతం ప్లస్ కానీ ఆహారాన్ని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వీటితో పిల్లల్లో బరువు ఎత్తు వయసుకు తగ్గట్టు పెరగడం జరుగుతుందని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భవాని ఆరోగ్య విస్త రణ అధికారి విజయకుమార్ ఆరోగ్య పర్యవేక్షకులు నరసింహులు ఆరోగ్య కార్యకర్తలు గోవిందమ్మ కవిత, ఆశా కార్యకర్తలు శివమ్మ సోనీ తిప్పమ్మ అంగన్వాడి టీచర్లు సావిత్రమ్మ పార్వతమ్మ, జ్యోతి అర్షియా పర్వీన్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని పగిడిమరి గ్రామ స్మశాన వాటికకు వెళ్లడానికి వర్షా కాలంలో ఇబ్బందికరంగా మారిందని , అట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ పడి మరి గ్రామస్తులు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అలిమ్ మాట్లాడుతూ గ్రామంలో స్మశాన వాటిక వెళ్లే దారి దగ్గర కాలువ ఉండడంతో వర్షాకాలంలో ఎవరైనా గ్రామంలో మరణిస్తే స్మశాన వాటికకు తీసుకుని వెళ్లడానికి వాగు ఉండడంతో వర్షపు నీరు పారడంతో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. సమస్య పరిష్కారమయ్యే విధంగా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు ఎమ్మెల్యే అనుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలిపారని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , పగిడిమారి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాఫర్ , బాల్ రాజ్, కృష్ణ , హనీఫ్‌లతోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లింగ అసమానతను రూపుమపుదాం

- జిల్లా మహిళా సాధికారత కేంద్ర ఆర్థిక నిపుణులు విజయ్ కుమార్



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని బుధవారం కోటకొండ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో జండర్ సెన్సిటైజేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర ఆర్థిక నిపుణులు విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అనేక కారణాలవల్ల ఆడ మగ అనే లింగా అసమానత రోజురోజుకీ పెరిగిపోతుందని, సమాజంలో ఆడ , మగ అనే తేడా లేకుండా అందరూ కూడా వివక్ష లేకుండా అందర్నీ సమానంగా చూసే విధంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నప్పటికీ సమాజంలో ఇంకా ఇలాంటి లింగా అసమానతలు పెరుగుతూ పోతున్నాయని, అబ్బాయిలతో పాటు అమ్మాయిలను చదివించి సమాన అవకాశాలు కల్పించి వారిని ఉన్నత శిఖరాలు చేరుకునే విధంగా ప్రోత్సహించాలనీ కోరారు. బాల్య వివాహాలు నిర్మూలించే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని జీవితంలో ఎదగడం కోసం ప్రభుత్వం అందిస్తున్న విద్య ఉద్యోగ అవకాశాలను ఉపయో గించుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని చెప్పారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న వివిధ పథకాలైన చైల్డ్ లైన్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం వికలాంగుల సాధికారత చిల్డ్రన్ హోమ్ ఓల్డ్ ఏజ్ హోమ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావో మెంటర్ స్వప్న, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత , గురుకుల సిబ్బంది , విద్యార్థినులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి : ఎస్సై



నవ తెలంగాణ - ఊట్కూర్

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కృష్ణంరాజు అన్నారు. మండలంలోని పెద్ద జట్రంగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూసైబర్ నేరగాళ్ల సులభంగా డబ్బులు సంపాదించాలని, తప్పుడు మార్గాలను ఎంచుకొని, వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరాల నుంచి బయటపడాలంటే అవగాన ఒక్కటే మార్గం అని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. వాట్స్ అప్, ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాల ద్వారా వచ్చే అనుమానిత లింక్ లను, ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయరాదని, ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండా లన్నారు. మీ కుమారుడు /కూతురు అరెస్టై మా కస్టడీలో ఉన్నారని, కేసు లేకుండా వదిలెయ్యాలంటే డబ్బు పంపండి అని సీబీఐ, ముంబై పోలీస్, కస్టమ్స్, అధికారులమంటూ వచ్చే కాల్స్ కు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఏ పోలీస్ కానీ, మరే ఇతర దర్యాప్త సంస్థలు గాని డబ్బు అడగవని అన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురి అయితే 1930 కి కాల్ చేసి గాని లేదా ఒఒఒ.ఎఎఎవతీఎతీఱఎవ.స్రఱీజ.ఱఅలో సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా ఎస్సై సీ. రాముడు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓ గా ఎస్సై సీ.రాముడు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు వనపర్తి జిల్లా ఇంటలిజెన్స్ ఎస్సైగా విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. రూరల్ ఎస్సై కృష్ణ దేవ్ లాంగ్ లీవ్ లో వెళ్లారు. నూతన ఎస్సై సీ.రాముడు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ శుభాకాంక్షలు తెలిపి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై సీ. రాముడు మాట్లాడుతూ పేటరూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్క రించడం జరుగుతుందని అత్యవసర సమయంలో ప్రజలు తమను సంప్రదించాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలలో నమ్మకం పెంచాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-నారాయణపేట/ధన్వాడ

రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి లో అందించే సేవల గురించి రోగులను అడిగి తెలుసుకు న్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరై రోగుల కు వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, రిజిస్టర్, మందుల నిల్వ తదితర వాటిని పరిశీలించారు. ఆస్పత్రిలో అపరిశుభ్రత, వాచ్ మెన్ రోగుల కు చికిత్స చేస్తుండటం చూసిన కలెక్టర్ వైద్య సిబ్బందిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ధన్వాడ మండలం పాతపల్లి వాగును కలెక్టర్ పరిశీలించారు. ఇటీవ లే కురిసిన జోరు వానలో పాఠశాల విద్యార్థులు ప్రమాదక రంగా వాగు దాటిన ఘటనపై కలెక్టర్ అసహనం వ్యక్తం



చేశారు. అలాంటి సంఘటన మరోసారి పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వర్షాల సమయంలో పిల్లలను పాఠశాలలకు పంపించరాదని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ తహసిల్దార్ సింధుజ, ఎంపీడీవో సాయి ప్రకాష్, నీటిపారుదల శాఖ ఈఈ బ్రహ్మానందం, పీఆర్ఏఈ, ఆస్పత్రి వైద్యులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం : కలెక్టర్

ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తిని చాటుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వ ర్యంలో మట్టి విగ్రహాల పోస్టర్లను కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. వినా యక చవితి పండగను పురస్కరిం చుకొని పర్యావరణ పరిరక్షణలో భాగం గా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రతి సంవత్సరం గణేష్ చతుర్థి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాల ను ప్రతి జిల్లాకు పంపిణీ చేస్తుందన్నారు మన జిల్లాకూ మట్టి వినాయక విగ్రహాల ను పంపిణీ చేస్తుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయనాలతో చేసిన విగ్రహాల ను నిమజ్జనం చేయడం వల్ల చెరువులు కలుషితం అవుతాయని, అలా కాకుండా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి చెరువులను సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, తెలంగాణ కాలుష్యం నియంత్రణ మండలి సభ్యులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో డయల్-100 సేవలు కీలకం : ఎస్పీ



నవతెలంగాణ-నారాయణపేట

ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణమే సహాయ సహకారాలు అందించే డయల్-100 సేవల నిర్వ హణపై ఎస్పీ యోగేష్ గౌతమ్ బ్లూ కోర్ట్స్, పెట్రో కార్స్ పోలీసులతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్పీ డయల్- 100 కాల్స్ వచ్చినప్పుడు ఎక్కువ సమయం ఎందు కు తీసుకుంటున్నారు. అందుకు గల కారణాలేంటి, అక్కడికి వెళ్ళిన సమయంలో సమస్య పూర్తిగా పరి ష్కరించాలని, రిపిటేడ్ కాల్స్ వస్తే తీసుకోవాల్సిన చర్యల గురించి తదితర విషయాల గురించి అడిగి తెలుసుకొన్నారు. సౌండ్ పొల్యూషన్ కాల్స్ వచ్చిన ప్పుడు రెసిడెన్సీ ఏరియాలో 60 డెసిబుల్ దాటువ ద్దని, ఇండస్ట్రియల్ ఏరియాలో 70 డేసిబుల్ సౌండ్ దట్టొద్దని శబ్ద కాలుష్యం గురించి మొబైల్లో యాప్ డౌన్లోడ్ చేసుకొని రికార్డ్ చేయాలని సూచించారు. డయల్-100 కాల్స్ వచ్చినప్పుడు తక్షణమే స్పందిం చకుంటే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. శాంతి భద్రతలు పరిరక్షించడంలో బ్లూ కోట్స్ సిబ్బం ది సేవలు ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో డయల్ 100 సిబ్బంది, ఐటీ కోర్ టీమ్ శ్రీనివాసులు, శ్రీజ, తదితరులు పాల్గొన్నారు.

పీఎస్ఓలు ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలి..

పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్(పీఎస్ఓ)లు శారీరకంగా మానసికంగా ధృఢంగా ఉండి ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలి పారు. బుధవారం పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్‌లకు అదనపు ఎస్పీ ఎండి.రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యం లో మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం 2వ బ్యాచ్ ప్రారంభించారు. అందులో భాగంగా ఎస్పీ వారితో మాట్లాడారు. విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పీఎస్ఓలు ప్రజా ప్రతినిధుల రక్షణార్థం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తన పరిసరాలపై అవగా హన కలిగి ఉండి అనుమానాస్పద వ్యక్తుల లేదా కార్యకలాపాల నిఘా ఉంచాల ని విధి నిర్వహణలో నీట్ టర్నోట్ కలిగి ఉండి, మర్యా దగా సౌమ్యంగా ఉండాలని సూచించారు. ఆయుధాలు ఉపయోగిం చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, వాటి వినియోగంపై పట్టు కలిగి ఉండాలని సూచించారు. విధుల్లో ఉన్నప్పుడు విఐపి నీ వదిలి ఉండరా దని సెల్ ఫోన్ మాట్లాడుతూ ఉండరాదని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివశంకర్, పి ఎస్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ ట్రైని అధికారిగా కెఏవీఎస్ ప్రసాద్ రెడ్డి

నారాయణపేట : నారాయణపేట జిల్లా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు నూతన ట్రైనీ (ఐఎఫ్ఎస్) అధికారి కే ఏ వి ఎస్ ప్రసాద్ రెడ్డి నియమితులయ్యారు. బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ట్రైని ఐఎఫ్ఎస్ అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

వర్షాలకు కూలిన పూరిగుడిసె



నవతెలంగాణ - ధరూర్

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కేటీదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో పూరి గుడిసె కూలింది. గ్రామానికి చెందిన దుబ్బన్న, భార్య కూతురుతో కలిసి చిన్న గుడిసెలో జీవిస్తున్నాడు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గుడిసె చుట్టూ ఉన్న గోడలు గుడిసె మీద పడిపోవడంతో పూరి గుడిసె కూలిపోయింది. ప్రాణాపాయం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఆ కుటుంబం దిక్కులేని స్థితిలో పడింది. ప్రభుత్వం, దాతలు తమను ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

తెగిపోయిన రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ - ధరూర్

గత వారం రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలతో జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని ఈర్లబండ- పాత పాలెం గ్రామాల మధ్య ఉన్న రహదారి, అదేవిధంగా పాతపాలెం - నీలాహళ్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్లు కోతకు గురయ్యాయి. దీంతో గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడు తున్న పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సంఘటన స్థలా నికీ చేరుకొని వెంటనే గ్రామస్తులతో తాత్కాలిక సహాయక చర్యలు చేపట్టారు. తెగిపోయిన రోడ్‌లో మట్టి వేసి రహదారిని మెరుగుపరుచడానికి ఎమ్మెల్యే సహాయక చర్యలు చేపట్టారు.

పెద్దతండాలో తాగునీటి ఎద్దడి



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని పెద్దతండాలో నీటి ఎద్దడి ఏర్పడింది. గద్వాల జిల్లా వ్యాప్తంగా బారి వర్షాలు కురుస్తున్న గుక్కెడు తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. ప్రజాపాలన అధికారులు గాలికొదిలేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. తాజాగా మల్దకల్ మండలం పెద్ద తండాలో గత వారం రోజులుగా తాగునీరు లేక అవస్థలు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షానికి నానుకుంటూ చేతి పంపు దగ్గర, బోర్ల దగ్గరకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటూ యిబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను చెప్పుకుందామంటే పంచాయతీ కార్యాలయం 24 గంటల పాటు తాళం వేసి ఉంటుందని, గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎవరూ.. ఎలా ఉంటాడో తమకు తెలియదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పెద్దతండాలో నెలకొన్న నీటి ఎద్దడిని తీర్చాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

గట్టు చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాన - గట్టు

మండల కేంద్రంలోని గట్టు చెరువును ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పరిశీలించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా చెరువుకు వస్తున్న వరద నీటిని మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. వరద నీరు ఉధృతంగా వస్తుండడంతో వారంలోపు చెరువు పూర్తి స్థాయిలో నీటిమట్టానికి చేరుకుంటుందని తెలిపారు. భవిష్యతులో సాగు నీటికి ఇబ్బంది లేకుండా రైతులు పొదుపుగా నీటిని వాడుకొని సాగు విస్తీర్ణం పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణరెడ్డి, గడ్డం క్రిష్ణ రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ బజారి క్రిష్ణ, వెంకన్ గౌడ్, అలిబెంచి రాజప్ప, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని పెద్దపల్లి గ్రామంలో డీపీఆర్‌ఓ ఆదేశాల మేరకు .. కళాకారుల బృందం పెద్దపల్లి గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాలు రాకుండా చూసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలకు అవగాహన కల్పించారు. కలెక్టర్ బీ.ఎం సంతోష్ ఆదేశాల మేరకు.. డీపీఆర్ఓ రఫీయుద్దీన్ ఆధ్వర్యంలో మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలకు స్వచ్ఛదనం - పచ్చదనం, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, అక్షరాస్యత, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై పాటల రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో ప్రసాద్, కేశవులు, రాహుల్, హజ్రత్, స్వామి, భూపతి, రమాదేవి, కృష్ణా పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు వినతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వడ్డేపల్లి మండలం కొంకల గ్రామ శివారులో రాజోలి వాగుపై భారత మాల బ్రిడ్జి నిర్మించారని, బ్రిడ్జీ చిన్నగా నిర్మించడంతో వారం రోజులుగా కురిసిన వర్షాలకు నీళ్లు ముందుకుపోకుండా ఆగి గ్రామ రైతుల దాదాపు 50 ఎకరాలు పంట నష్టపోయారని రైతులు బుధవారం మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ దృష్టికి తీసుకుపోగా కలెక్టర్‌కి ఫోన్ ద్వారా తెలిపారు. గ్రామ రైతులు కలెక్టర్ ఆఫీస్‌కి వెళ్లి అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. భారతమాల అధికారులను పిలిచి మళ్లీ సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నూతన ఎస్ఐగా బీ. శ్రీనివాస్

నవతెలంగాణ - గట్టు

కేటీదొడ్డి మండల పోలీసు స్టేషన్ సబ్‌ఇన్స్‌పెక్టర్‌గా బీ.శ్రీనివాస్ లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారి స్తామని పేర్కొన్నారు. రాబోయే గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపు కోవాలని మండల ప్రజలకు సూచించారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శ్రీనివాస్‌రావు గద్వాల డీసీఆర్బీకి బదిలీపై వెళ్లారు.

గ్రామస్తుల సమస్యలను పరిష్కరించాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు

గట్టు : మండలంలోని చిన్నోనిపల్లి గ్రామంలోకి రిజర్వాయర్ నుంచి వరదనీరు చేరుకుంటుండటంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్న విషయం తెలుసుకొని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు బుధవారం గ్రామస్తులతో కలిసి గ్రామాన్ని సందర్శించి, వీధి వీధి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తమ సమస్యలను ఆయనకు చెప్పారు. అనంతరం నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మీకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. అంతకుముందు, పంచాయతీ సెక్రటరీ రవీంద్రగౌడ్‌తో మాట్లాడి మునిగిన పంట పొలాలకు నష్ట పరిహా రంపై వివరాలు సేకరించి జిల్లా అధికాంాలకు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా,రాజు నా యు డు, తిమ్మప్ప గౌడ్,రాయపురం వీరేష్, కర్రెప్ప, బాసు బొజ్జయ్య నాయుడు, రామచంద్ర గౌడ్, నరసింహులు గౌడ్, నల్లారెడ్డి, రాజు, మద్దిలేటి, శాంతప్ప, లో కేష్ రాజు, జగదీష్, చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితులు , నాయకులు, , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద



నవతెలంగాణ - గట్టు

సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద అన్నారు. బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో గట్టు గ్రామంలో ఆమె సందర్శించారు అనంతరం ఆమె మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల పలుచోట్ల నీరు నిలిచిపోవడం, మురుగునీరుగా మారి దోమలు విజృంభిస్తున్నాయని, కొన్నిచోట్ల డ్రైనేజీ సమస్యతో మురికి నీరు ఆగిపోవడం వల్ల వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా చికున్‌గున్యా, టైఫాయిడ్ తదితర రోగాలు వ్యాపించే అవకాశం ఉందన్నారు. తక్షణమే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు స్పందించి మురుగునీరు ఆగకుండా శుభ్రపరచాలని, గ్రామం మొత్తం బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు. దోమల స్ప్రే కొట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు లీలావతి, త్రివేణి , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

వినాయక చవితి వేడుకల సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎంసంతోష్ అధికారులను దేశించారు. బుధవారం ఐ.డీ. ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ఎస్పీ టీ. శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాసులుతో కలిసి సంబంధిత అధికా రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ,ఈసారి జిల్లాలో నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. వినాయక చవితి నిమజ్జనం ఈసారి నది అగ్రహారం, జమ్మిచేడు, బీచుపల్లి, జూరాల డ్యాం ఈ నాలుగు ప్రదేశాల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. ఆర్.డీ.ఓ, డీ.ఎస్.పీ నోడ్‌ల పాయింట్‌లుగా వ్యవహరించాలని సూచించారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు కలిసి గణేష్ ఆర్గనైజర్లతో సమన్వయం చేసుకోవాలని, అధికారులు వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, అందుకు అవసరమైన రోడ్లను మరమ్మతులు చేపట్టాలని అన్నారు. గణేష్ నిమజ్జనం వద్ద సరైన బందోబస్తు ఏర్పాటు చేయాలనీ పోలీస్ అధికారులకు తెలిపారు. వైద్యాధికారులు నిమజ్జన ప్రదేశాల వద్ద వైద్య సేవలు అందించాడానికి మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశించారు.నది ప్రాంతంలో ఈతగాళ్లను అందుబాటులో ఉంచి, వారికి ప్రత్యేక టీ షర్ట్ లను అందజేయాలన్నారు. సంబంధిత మండల తహసీల్దార్‌లతో మత్స్యశాఖ అధికారులకు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అన్నారు. పరిశుభ్రత, తాగునీరు ఏర్పాట్లు, రోడ్డు మరమ్మతులు పూర్తి చేయలని పంచాయతీ రాజ్ , మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాలలో లైటింగ్, పవర్ జనరేటర్లను బ్యారికేడింగ్ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆర్ అండ్‌బీ అధికా రులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. గణేష్ వేడుకలు మొదలు నిమజ్జనం పూర్తయ్యేవరకు అగ్ని మాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అగ్ని మాపక శాఖ అధికారులకు సూచించారు. ఎక్సైజ్ అధికారులు నిమజ్జనం సమయంలో మద్యం షాపు లను ముందుగానే మూసివేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు మాట్లాడుతూ జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని ,నిమజ్జన ప్రదేశాల వద్ద సీసీటీవీ కెమెరాలు మరియు కమాండ్ కంట్రోల్ బోర్డును ఏర్పాటు చేస్తామని అన్నారు. డీ.జే. లకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో గణేష్ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని సూ చించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామ చందర్, డీ.ఎస్.పీ సత్యనారాయణ, ఏవో వీరభద్రప్ప, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్‌లేని వాహనాలపై కేసులు

- ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు



నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనదారులపై చట్ట పరంగా చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు హెచ్చరించారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు.. గద్వాల్ సీఐ కార్యాలయ పరిధిలో వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుం విధించారు.మైనర్లు వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి జరిమానాలతో పాటు సరైన నంబర్ ప్లేట్లు, పత్రాలు లేని పలు ద్విచక్రవాహనాలకు జరిమానాతో పాటు సిజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు వాహనాల నెంబ ర్లు ట్యాంపరింగ్ చేస్తున్నారన్నారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. నెంబర్ ప్లేట్లు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత వాహనదారులపై ఉందన్నారు. తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం,మద్యం సేవించి వాహనాలు నడపడం లాంటి వాహనాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. వర్షాకాలం కాబట్టి వాహన దారులు హెలిమెంట్ ధరించి,అప్రమత్తంగా నడపాలని సూచించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకో వాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది రమేష్, సుధాకర్, విష్ణు, తిమ్మప్ప, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

- లీడ్ బ్యాంక్ మేనేజర్ అయ్యపురెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్థాపించి ఇప్పటికి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యపు రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే వారి వయస్సు 25 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని అన్నారు. ఈ క్విజ్ నాలుగు దశలలో ఉంటుందని , మొదటి దశ జిల్లా స్థాయిలో, రెండవ దశ రాష్ట్ర స్థాయిలో, మూడవ దశ జోనల్ స్థాయిలో, నాలుగవ దశ దేశ స్థాయిలో జరుగుతాయని తెలిపారు. మొదట జిల్లా స్థాయిలో పాల్గొనే విద్యార్థులు ఆర్బీఐ పోర్టల్ నమోదు చేసుకొని అంతర్జాలంలో పరీక్ష రాయాలని, మిగిలిన దశలలో విద్యార్థులు స్వయంగా పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ క్విజ్ పోటీలు ఆంగ్లం, హిందీ భాషలలో ఉంటుందని దీనికి సంబంధించి ఆర్థిక వ్యవస్థ, క్రీడలు, చరిత్ర, సాహిత్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్ , ఆర్బీఐ డిజిటల్ కరెన్సీకి సంబంధించిన విషయాలు ఉంటాయని తెలిపారు. ఇద్దరు విద్యార్థులు కలిసి ఒక టీం గా ఏర్పడి నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ నెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు అని పరీక్ష 19వ తేదీ నుంచి 21వ తేదీ మధ్యలో ఉంటుందని, ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఎప్పుడైనా ఎక్కడి నుండైనా రాయవచ్చు అని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ తో పాటు ప్రైజ్ మనీ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జాతీయ స్థాయిలో మొదటి బహుమతిగా రూ.10 లక్షలు, 2వ బహుమతిగా రూ.8 లక్షలు, 3వ బహుమతిగా రూ.6 లక్షలు, జోనల్ స్థాయిలో మొదటి బహుమతిగా రూ.5 లక్షలు, 2వ బహుమతిగా రూ.4 లక్షలు, 3వ బహుమతిగా రూ.3 లక్షలు , రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతిగా రూ.2 లక్షలు, 2వ బహుమతిగా రూ.1.5 లక్షలు, 3వ బహుమతిగా రూ.1 లక్ష ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉండే డిగ్రీ కళాశాల యాజమాన్యం ఈ కార్యక్రమంపై దృష్టిపెట్టి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేటట్లు చూడాలని ఆయన కోరారు.

అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మాణ పనులు

- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం
- ఇబ్బందుల్లో ప్రయాణికులు , వాహనదారులు

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నీలహళ్లి పాతపాలెం మధ్యలో వాగు ఈ వాగు బ్రిడ్జీ నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. దాదాపుగా మూడు సంవత్సరాలు గడుస్తున్న బ్రిడ్జీ నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రభుత్వ యంత్రాంగం కాంట్రాక్టర్లు బ్రిడ్జీ నిర్మాణంలో ఉన్నందున తాత్కాలికంగా మట్టి రోడ్డు వేశారు. వేసిన మట్టి రోడ్డు వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తెగిపోయింది. ఈ మట్టి రోడ్డు తెగిపోయి నాలుగు రోజులు గడుస్తున్నప్పటికీ అధికారులు, పాలకులు పట్టించు కోకపో వడంతో వివిధ గ్రామాల ప్రజలు ఈ రోడ్డు మార్గంలో వెళ్లే రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఈ వాగు రోడ్డు మార్గంలో వెళ్లే రోడ్డు ఇటు రాయిచూరు - కర్ణాటక ఇటు తెలంగాణ గద్వాలకు రెండు రాష్ట్రాల మధ్యలో ఈ వాగు రోడ్డు మార్గం ఉంది. ఈ మార్గంలో వెళ్లే గ్రామాలు చింతరేవుల, నర్సందొడ్డి, వామనపల్లి , ఉప్పేరు , గుడ్డెం దొడ్డి , మాల్ దొడ్డి, మిర్జాపురం, నీలహళ్లి గ్రామాల ప్రజలు ఈ వాగు రోడ్డు మార్గంలో ఇటు రాయిచూరుకు అటు గద్వాలకు అలాగే వెంకటాపురం ఇండియన్ బ్యాంకుకు వెళ్లే వాళ్లకు ఇబ్బందిగా ఉందని వివిధ గ్రామ ప్రజలు వాపోతున్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు



నవ తెలంగాణ - అలంపూర్

పెండింగ్ లో ఉన్న మున్సిపల్ కార్మికుల జీతాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. బుధవారం అలంపూర్ మున్సిపల్ కార్మికులతో కలిసి పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని, కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ సరస్వతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న 39 మంది ప్రైవేట్ ఔట్సోర్సింగ్ కార్మికులు ఉన్నారని, వీరిలో 22 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, 16 నెలల నుండి పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చేయడం లేదని విమర్శించారు.16 మంది ప్రైవేటు కార్మికులకు గత 8 నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని, జనరల్ ఫండ్ నుంచి మున్సిపల్ కార్మికులకు జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని ఉన్న చెల్లించకుండా మున్సిపల్ కమిషనర్ జీతం డిజిల్ ఇతర వాటికి దారి మళ్లీయడం వల్ల మున్సిపల్ కార్మికులకు సకాలంలో జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళిన కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని విమర్శించారు. సమస్యలు పరిష్కరించనిచో మున్సిపల్ కార్మికులతో కలిసి ఆందోళనలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం పట్టణ అధ్యక్షులు చిన్న రాయుడు, కార్మికులు మునిస్వామి, బాలరాజ్, సామెల్, వెంకటేష్, శివ, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకుందాం

- ఇన్‌చార్జీ సీఐ నాగేశ్వర్ రెడ్డి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు.. గద్వాల టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో బుధవారం వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని అనంత కన్వెన్షన్ హాల్‌లో అన్ని వార్డు ప్రజలతో, యువకులతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి హాజరై జిల్లా ప్రజలకు గణేష్ పండుగకు సంబంధించింది దిశా నిర్దేశాలు చేశారు. మద్యం తాగి డ్యాన్స్ ఆడకూడదని, డీజే లను నిషేధించినట్లు తెలిపారు. మీరు ఎప్పుడు వినా య కుని ఊరేగిస్తారో ఒకరోజు ముందు పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై శ్రీనివాసులు, ట్రాఫిక్ ఎస్ఐ బాల చంద్రుడు , పోలీసులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్



మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సురేష్‌గౌడ్ బుధవారం శాంతి సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ గౌడ్ యువజన సంఘాలను, గణపతి ప్రతిష్ఠించే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే గణేష్ ఉత్సవాల్లో భాగంగా విగ్రహాల ప్రతిష్ఠ, నిమజ్జనం ఊరేగింపును శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. శాంతి భద్రతల విషయంలో అన్ని గ్రామాల ప్రజలు తమకు సహకరించాలని కోరారు. విగ్రహం ఎత్తు, ఎక్కడ, ఎప్పుడు నిమజ్జనం చేస్తారో పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువులు నిండు కుండలా ఉన్నాయని పేర్కొన్నారు. నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్, రెవెన్యూ, ఇరిగేషన్, గ్రామ పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండపాల వద్ద రాత్రి సమయాల్లో ఉండే విధంగా తగిన ఏర్పాటు చేసు కోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబంది, అన్ని గ్రామాల గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/గట్టు

గద్వాల నియోజకవర్గం లోని గట్టు మండలంలోని చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన యువరైతు వడ్డే మల్లేష్ తేలు కాటుకు గురైమృతి చెందారు. ఈ విషయము తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి వెంటనే గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి

- తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్

నవతెలంగాణ - గట్టు

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా వైద్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకోని గ్రామాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకొని జోగులాంబ గద్వాల జిల్లాలోని గ్రామాల ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి వారికి ఉచిత మెడికల్ క్యాంపుల ద్వారా మెడికల్ టెస్టు చేసి మందులు పంపిణీ చేయాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలుతున్నాయని అన్నారు. ప్రజలు జబ్బుల బారిన పడి ఆర్ఎంపీ వైద్యులు,ప్రైవేట్ హాస్పటల్లో వేలకు వేలు ఖర్చు చేసుకోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ప్రతి గ్రామం లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర సేవలు, గర్భిణులకు గ్రామాల్లో అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలని కోరారు.

ఉపాధి సిబ్బంది ఉదాసీనత వల్లే అక్రమాలు

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు



నవతెలంగాణ - ఉండవల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగే అక్రమాలపై అధికారుల ఉదాసీనత వల్ల చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని జోగులాంబ గద్వాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు అన్నారు. బుధవారం ఉండవల్లి మండల పరిషత్ కార్యాలయంలో మూడో విడత ప్రజావేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. షార్ట్ ఆర్డీ ఆధ్వర్యంలో ఉపాధి పనులపై 2023 జరిగిన పనులపై సోషల్ ఆడిట్ కొనసాగించారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీలో మూడు కోట్ల ఐదు లక్షల 91367లు కూలీల ఖర్చులు 38 లక్షల 49 వేల 470 రూపాయలు నిధులు ఖర్చు చేసినట్లు అధికారులు వెల్లడించారు. విచారణలో భాగంగా అధికారులకు తప్పిదం వల్ల జరిగిన పొరపాట్లను బాధ్యులను చేస్తూ జిల్లా అధికారి వారిపై చర్యలు తీసుకోవడానికి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతమ్మ , ఏపీడీఈవో శ్రీనివాస్, టెక్నికల్ సిబ్బంది , పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.